# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030/31, 29704032

# దెబోరా స్వరం

సంపుటి : 11 సంచిక : 3 | మే - జూన్ 2018 | విడి ప్రతి వెల రూ. 5/-


## 16. తిండిపోతుతనము



జాయ్ చెరియన్

**సంపాదకురాలి కలమునుండి...**

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో శుభములు.

ఏడు ప్రధానమైన పాపములలో **'తిండిపోతు తనము'** కూడ ఒకటని అంటుంటారు. తినడము కూడ పాపమా? అని ఆశ్చర్యపోకండి. తినడము పాపము కాదు గాని మితిమీరి అతిగా తినడము పాపము. అతిగా తినేవారినే తిండిపోతులంటారు. అతిగా తినడమువలన శరీరముమీద నియంత్రణ కోల్పోయి కామ, క్రోధ, మద, మత్సరము, లోభములు నీలోకి ప్రవేశిస్తాయి. అతిగా తినడమువలన శరీరము వ్యాధిగ్రస్తమైపోతుంది. అనేకమైన దీర్ఘకాల వ్యాధులు వస్తాయి. డయాబెటిస్, హై బ్లడ్ ప్రెషర్, గుండెకు సంబంధించిన వ్యాధులు కలుగడానికి అవకాశమిస్తున్నావు. దేహము దేవుని పరిశుద్ధాత్మకు నిలయమై యున్నది. అందుకే నీ దేహమును ఆరోగ్యముగా కాపాడుకోవాలి. నీ దేహమును పాడుచేసే **'తిండిపోతుతనము'** నీలోనుండి తొలగించుకోవాలి.

**"మీ హృదయములు ఒకవేళ తిండివలనను మత్తువలనను ఐహిక విచారములవలనను మందముగా ఉన్నందున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదికి ఉరివచ్చినట్టు రాకుండ మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి."** – లూకా 21:34

తిండిపోతుతనము శరీరమును మందత్వములోకి నడిపిస్తుంది. కొందరు అతిగా తిని బరువు పెరుగుతారు. శరీరము చురుకుగా ఉండదు. అతి తిండి నిన్ను సోమరితనములోకి తీసుకువెళ్తుంది. పనిచేయడానికి ప్రార్థించడానికి ఇష్టముండదు. ఎప్పుడూ నిద్రపోతుంటారు. నిద్ర దరిద్రమునకు కారణమవుతుంది. ఐహికవిచారములు నిన్ను చుట్టుకుంటాయి. నీవు డిప్రెషన్‌లోకి వెళ్లిపోతావు. కొందరు డిప్రెషన్‌లో అతిగా తింటారట. తిండిపోతుతనము నిన్ను సోమరిగా, మందస్తునిగా చేస్తుంది. నీవు దేవునికి దూరమై దేవుని ఆశీర్వాదములు కోల్పోతావు. అందుకే యేసు ప్రభువు – మీ హృదయములు తిండివలన, మత్తువలన, ఐహిక విచారములవలనను మందముగా ఉండనీయకుడి; ఎప్పుడూ మెలకువ కలిగి ప్రార్థన చేయాలి; ఆ దినము అంటే ప్రభువు దినము దేవుని ఉగ్రత దినము, అకస్మాత్తుగా ఉరి వచ్చినట్టు మీమీదికి రాకుండ మీరు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాడు. నీవు చేసే పాపములకు చేదుఫలము అనుభవించకూడదంటే పశ్చాత్తాప హృదయముతో దేవుని వేడుకోవాలి. అప్పుడు కీడు కొట్టివేసి నీ కుటుంబమును కాపాడుతాడు. నీ కుటుంబ సభ్యుల్లో పాపములో జీవిస్తున్నవారిమీదకు దేవుని ఉగ్రత రాకుండ నిన్ను నీవు తగ్గించుకొని ఉపవాసముతో వారి రక్షణార్థము ప్రార్థించాలి. నిద్రను, సుఖమును త్యజించి మెలుకువ గలిగి ప్రార్థించినప్పుడు తప్పకుండ పాపములనుండి విడిపింపబడి రక్షింపబడతారు. దేవుని కనికరము, కృప అట్టి కుటుంబములమీద ఉంటుంది. మీరు అతిగా తిని మందకొడిగా ఉండి ప్రార్థించకుంటే దేవుని శిక్షకు పాత్రులవుతారు.

రుచిగా ఉందని అతిగా తినకండి. నాలుక శరీరములో చిన్న అవయవమైనా దానిని నియంత్రించుకోవాలి. అతిగా మాట్లాడినా, అతిగా తిన్నాకూడ సమస్యలే. ఇప్పుడు వైద్యులేమంటున్నారంటే శరీరమును రోగములనుండి కాపాడుకోవాలంటే తక్కువగా తినమని సలహా ఇస్తున్నారు. షుగరు, హై బి.పి. వ్యాధిగ్రస్తులనయితే రెండు ఇడ్లీలు లేదా రెండు పుల్కాలు తినాలంటారు. ఆహారపు అలవాట్లు మార్చుకొని నియంత్రణలో ఉంటేనే మీరు ఆరోగ్యముగా ఉంటారని హెచ్చరిస్తున్నారు. కొందరు తలిదండ్రులు పిల్లలమీద ప్రేమ ఎక్కువైపోయి వారికి అతిగా తినిపిస్తుంటారు. దాని వలన వారు చిన్నప్పటినుండి అధిక బరువు సమస్యతో బాధపడతారు, వ్యాధిగ్రస్తులవుతారు. ఎంత తినిపించాలో అంతే తినిపించండి. అతిగా తింటే ప్రమాదకరము. నీ శరీరమునకు ఎంత అవసరమో అంత ఆహారమే తీసికోవాలి. అప్పుడు మీరు ఆరోగ్యముగా, చురుకుగా ఉంటారు (Not the quantity but the quality of the food is important).

నీ శరీరమును నియంత్రించుకొనే నిగ్రహశక్తి పొందాలి. ఆశానిగ్రహము ఆత్మ ఫలము. నీవు పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడే నిగ్రహశక్తిని పొందుతావు. మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చే ప్రతిమాటవలన జీవిస్తాడు. నీవు గొంతువరకు తిని ఆయాసపడే కంటె కొద్దిగా మితముగా భుజించాలి. సగటు కడుపుకే తినమని పెద్దలంటారు. ఒకపూట ఆహారము లేకుంటే సణగకుండా దేవుని వాక్యమును చదువు. నీ హృదయములో దేవుని వాక్యము నింపుకుంటే అది నీ సర్వశరీరమునకు ఆరోగ్యము కలుగజేస్తుంది. కూర రుచిగా లేదని, మాంసము వండలేదని వస్తువులు విసిరికొట్టేవారుంటే ఈ రోజునుండి ఆ అలవాటు మానుకోండి. విశ్వాసులకు ఇది తగదు.

దేవుని సేవకులు, దేవుని వాక్యము బోధించేవారుకూడ ఆహారపు అలవాట్లు అదుపులో ఉంచుకోవాలి. శరీరమును నియంత్రించుకోకుంటే రోగగ్రస్తులైపోతారు. దేవుని సేవ కుంటుపడిపోతుంది. అందుకే పౌలు భక్తుడు – నేను ఇతరులకు బోధించిన తరువాత నేనే భ్రష్టుడనైపోతానేమో అని నా శరీరమును నలుగగొట్టుకొని దానిని లోపరచుకుంటున్నానని

అంటున్నాడు. దేవుని కార్యములు చేయాలంటే నీవు ఆరోగ్యముగా ఉండాలి. నీ అనారోగ్యము దేవుని సేవకు ఆటంకము కాకూడదు.

**"గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదుగాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను."** - 1 కొరింథీ. 9:27

నేను దేవుని పోలి నడుచుకుంటున్నాను, మీరు నన్ను పోలి నడుచుకొనుడని పౌలు చెపుతున్నాడు.

**"సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి; మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొనువారిని గురిపెట్టి చూడుడి. అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు; వీరినిగూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను. నాశనమే వారి అంతము, వారి కడుపే వారి దేవుడు; వారు తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు, భూసంబంధమైన వాటియందే మనస్సు నుంచుచున్నారు."** - ఫిలిప్పీ. 3:17-19

కొందరు దేవునికంటె ఆహారమును ఎక్కువగా ప్రేమిస్తున్నారు. వారి కడుపే వారికి దేవుడయ్యాడు. సిగ్గుపడవలసిన విషయములలో అతిశయపడుతు భూసంబంధమైన వాటియందు లక్ష్యముంచుతూ సిలువకు శత్రువులుగా మారిపోతున్నారు. నాశనమే వారి అంతమని పౌలు భక్తుడు అట్టివారికొరకు ఏడుస్తున్నాడు. మీరు నన్ను పోలి నడుచుకొనుడని హెచ్చరిస్తున్నాడు. మన పౌరస్థితి పరలోకమందున్నదని తెలిసికొని భూసంబంధమైన వాటియందు లక్ష్యముంచకుండ శాశ్వతుడు, నిత్యుడైన దేవునియందే లక్ష్యముంచి సిలువకు మిత్రులుగా నడుచుకొమ్మని చెపుతున్నాడు.

**"మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును."** - ఫిలిప్పీ. 3:20,21

శరీరమును, ఆత్మనుగూర్చి ఒక దృష్టాంతము మీ ముందు ఉంచుతాను. పంజరములో ఉండే పక్షివలె మనమున్నాము. శరీరమనే పంజరములో దేవుడనుగ్రహించిన పరిశుద్ధాత్మ నివసిస్తుంది. ఆత్మ తప్పకుండ ఏదో ఒక రోజు ఈ శరీరమును విడిచి దేవునియొద్దకు వెళ్లిపోతుంది. పంజరమును వదిలి స్వేచ్ఛగా ఆకాశములో విహరించడమే పక్షికి ఆనందాన్నిస్తుంది. శరీరమనే ఈ పంజరమును ఎంత దృఢపరచుకొన్నా ఎంత బలమైన ఆహారముతో బలపరచినా ఆత్మ శరీరమును వదిలిపోవలసిందే. మన పౌరస్థితి పరలోకమందున్నదని గ్రహించి బాహ్య పురుషుడు కృశించినా అంతరంగ పురుషుని బలపరచాలి. అందుకే పౌలు భక్తుడు - నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తు; చావైతే లాభమని అంటాడు. శరీరమును ప్రేమించి దానిని బలపరచుకోవడము తప్పుకాదు గాని శరీర కార్యములను విసర్జించి ఆత్మయందు తీవ్రత కలిగి ఆసక్తితో దేవుని సేవించాలని అర్థము. నీవు దేవుని ప్రేమిస్తే ఆయనే నీ ప్రాణాత్మ దేహములను కాపాడుతాడు.

అందుకే ఏమి తిందుమో? ఏమి త్రాగుదుమో? అని చింతించవద్దని యేసు ప్రభువు అంటున్నాడు. అరచు పిల్ల కాకులకు ఆహారమిచ్చే దేవుడు ఆకాశపక్షులను పోషించే దేవుడు నిశ్చయముగా నీకు కావలసినవన్నీ అనుగ్రహిస్తాడు. మొదట దేవుని నీతిని రాజ్యమును వెదకాలి. దేవుని వెదికే జ్ఞానము నీకుండాలి. కొందరికి ఉదయం నిద్ర లేచింది మొదలు ఏమి వండాలి, ఏమి తినాలన్న చింతే తప్ప ఉదయము నిద్ర లేచి మొదట దేవుని సన్నిధిలో కొద్ది సమయమైనా గడపాలనే తెలివి ఉండదు. దేవుని వెదకువారు ఆయనను కనుగొంటారు.

**"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును."** - మత్తయి 6:33

ఒక ధనవంతుడు తన ప్రాణముతో - ప్రాణమా తినుము, త్రాగుము, సుఖించుము అనేక సంవత్సరములకు సరిపడినంత సంపాదించాను అంటున్నాడు. దేవుడతని వెఱ్ఱివాడా, అని సంబోధిస్తు ఈ రాత్రి నీ ప్రాణము పోతే నీవు సంపాదించినవన్ని ఎవరి వశమవుతాయి అంటున్నాడు. ఈ లోకరీతిగా తిని, త్రాగి సంతోషించేవారు దరిద్రులవుతారు.

**"త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిగుడ్డలు ధరించుటకు కారణమగును."** - సామెతలు 23:21

ఆహారము మితముగా తీసికొని (ఉపవాసముతో) ప్రార్థనలో గడిపేవారు తప్పక ఐశ్వర్యవంతులవుతారు. త్రాగుబోతులు, తిండిపోతులు దరిద్రులవుతారు. నిద్రమత్తు చింపిరి గుడ్డలు ధరించుటకు కారణమవు తుంది. అందుకే మితిమీరి అతిగా తినే అలవాటుంటే మానుకోవాలి.

**"ద్రాక్షారసము త్రాగువారితోనైనను మాంసము హెచ్చుగా తినువారితోనైనను సహవాసము చేయకుము."** - సామెతలు 23:20

కొందరికి మాంసాహారము లేనిది ముద్ద దిగదు. ప్రతిరోజు మాంసము వండాల్సిందే. లేకుంటే ఇంట్లో గొడవ చేస్తారు. మాంసమధికముగా తింటే శరీరములో క్రొవ్వు పెరిగిపోతుంది; విషకరమైన పదార్థములు తయారై నిన్ను వ్యాధిగ్రస్తుని చేస్తాయని వైద్యశాస్త్రము చెపుతుంది. శాకాహార భోజనమే శరీరమునకు మేలు చేస్తుంది. అది అన్ని విధముల శ్రేయస్కరమని వైద్యులు చెపుతారు.

**"నీవు తిండిపోతువైనయెడల నీ గొంతుకకు కత్తి పెట్టుకొనుము."** - సామెతలు 23:2

జ్ఞానియైన సొలొమోను తిండిపోతులను హెచ్చరిస్తున్నాడు. నీవు తిండిపోతువైనయెడల నీ గొంతుకకు కత్తిపెట్టుకోమంటున్నాడు. అంటే నిన్ను నీవు నియంత్రించుకొని అతిగా తినే అలవాటును అదుపు చేసికోవాలని అర్థము. ఎవరైనా నీ గొంతుమీద కత్తిపెట్టి చంపుతానని బెదిరిస్తుంటే నీకు ఆహారముపై ధ్యాస ఉంటుందా? తప్పించుకొని నా ప్రాణము కాపాడుకుంటే చాలనుకుంటావు. అలాగునే నీవు ఆరోగ్యముగా ఎక్కువకాలము జీవించాలంటే ఆహారము అతిగా తినకుండ మితముగా తీసికోవాలి.

**"ఎదుటివాని మేలు ఓర్వలేనివానితో కలిసి భోజనము చేయకుము. వాని రుచిగల పదార్థముల నాశింపకుము."** - సామెతలు 23:6

అసూయపరునితో, నీ మేలు ఓర్వలేని వానితో కలిసి భోజనము చేయకు. వాని రుచిగల పదార్థములు ఆశించకు అని హెచ్చరిస్తున్నాడు.

**"అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొనువాడు. తినుము త్రాగుము అని అతడు నీతో చెప్పునే గాని అది హృదయములోనుండి వచ్చు మాట కాదు. నీవు తినినను తినినదానిని కక్కి వేయుదువు."** - సామెతలు 23:7,8

కొన్ని సార్లు కొందరు నిన్ను భోజనమునకు ఆహ్వానిస్తారు. పైకి చాలా తీయగా మాట్లాడుతారు గాని హృదయములో నీపై ప్రేమ ఉండదు. ఇంకొక చపాతి వేసికోండి అంటూ ఉంటారు గాని హృదయములో అమ్మో ఎంత తిన్నాడని లెక్కలు వేసుకుంటారు. అలాంటి వారితో కలిసి భోజనము చేయవద్దు. నీవు తింటేకూడ తినినదానిని కక్కివేస్తావు. నీకు కీడు కలుగుతుందని అంటున్నాడు. ఎదుటివాని మేలు ఓర్వలేని వాని రుచిగల పదార్థములు ఆశింపకుండ నీవు గొంతుకకు కత్తి పెట్టుకోవాలి.

**"పేదరికమునైనను ఐశ్వర్యమునైనను నాకు దయచేయకుము. తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము. ఎక్కువైనయెడల నేను కడుపు నిండినవాడనై నిన్ను విసర్జించి - యెహోవా యెవడని అందునేమో."** - సామెతలు 30:8,9

తగినంత ఆహారము నాకు దయచేయి, ఆహారము ఎక్కువయితే కడుపు నిండినవాడనై దేవుడు ఎవరని అంటానేమో, దేవుని విసర్జించకుండ తగినంతే దయచేయుమని ప్రార్థన చేస్తున్నాడు. తక్కువ ఆహారము తీసికుంటూ - నిద్రమత్తు, సోమరితనము, తిండిపోతుతనమును తొలగించుకొని దేవుని సన్నిధిలో గడపడము ఎంతో ఆశీర్వాదకరమైనది. ఎక్కువగా తిని కడుపు నిండిన తరువాత - దేవుడెవరు? దేవునితో నాకేమిటి అనే దుర్గతి పట్టక ముందే వాక్యపు వెలుగులో నిన్ను నీవు సరిచేసికొని తిండిపోతుతనమును తొలగించుకోవాలి.

కొందరు సుఖాసక్తి కలిగినవారుంటారు. ఇహలోక సౌఖ్యాలను ప్రేమిస్తూ దేవుని మరచిపోతారు. అట్టివారికి రాబోయే ఉపద్రవమును గూర్చిన చింత ఉండదు.

**"దంతపు మంచములమీద పరుండుచు, పాన్పులమీద తమ్మును చాచుకొనుచు, మందలో శ్రేష్ఠమైన గొఱ్ఱెపిల్లలను సాలలోని క్రొవ్విన దూడలను వధించి భోజనము చేయుదురు. స్వరమండలముతో కలిసి పిచ్చిపాటలు పాడుచు, దావీదువలెనే వాయించు వాద్యములను కల్పించుకొందురు. పాత్రలలో ద్రాక్షారసముపోసి పానము చేయుచు పరిమళ తైలము పూసికొనుచుందురు గాని యోసేపు సంతతివారికి కలిగిన ఉపద్రవమును గురించి చింతపడరు."** - ఆమోసు 6:4-6

ఇశ్రాయేలు ప్రజలు దేవుడు అనుగ్రహించిన మన్నాను తింటున్నారు. మన్నా అనుగ్రహించినందుకు కృతజ్ఞత లేదు గాని మాంసము లేదని సణుగుతున్నారు. దేవుడు వారు కోరిన మాంసమిచ్చాడు గాని అది వారు నమలకమునుపే దేవుని ఉగ్రతకు గురయ్యారు.

**"వారి మధ్యనున్న మిశ్రితజనము మాంసాపేక్ష అధికముగా కనుపరచగా ఇశ్రాయేలీయులును మరల ఏడ్చి - మాకెవరు మాంసము పెట్టెదరు?"** - సంఖ్యాకాం. 11:4

**"ఆ మాంసము ఇంక వారి పండ్ల సందున నుండగానే, అది నమలకమునుపే, యెహోవా కోపము జనులమీద రగులుకొనెను; యెహోవా తెగులుచేత వారిని బహుగా బాధించెను."** - సంఖ్యాకాం. 11:33

దైవభయము కలిగి తిండిపోతుతనము తొలగించుకొని మన శరీరములను పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగా సమర్పించుకోవాలి. తిండిపోతువైతే నీ శరీరమును నియంత్రించుకొని నీ స్వాధీనములో ఉంచుకోవాలి. ఆహారముకంటే దేవుని ఎక్కువగా ప్రేమించాలి.

**"పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి."** - రోమా 12:1

శరీరము నియంత్రించుకోలేక దేవునికంటే ఆహారమును ప్రేమించి ఒక్కపూట కూటికొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్ముకున్న ఏశావు వంటి భ్రష్ఠులుగా ఉండకుండ జాగ్రత్త పడుమని పౌలు భక్తుడు హెచ్చరిస్తున్నాడు. చిక్కుడు కాయల వంటకముకొరకు దేవుని ఆశీర్వాదమును పోగొట్టు కున్నాడు.

**"ఒక పూట కూటికొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను వ్యభిచారియైనను ఉండునేమో అనియు, జాగ్రత్తగా చూచుకొనుడి. ఏశావు ఆ తరువాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచు దానికోసరము శ్రద్ధతో వెదకినను, మారుమనస్సుపొంద నవకాశము దొరకక విసర్జింపబడెనని మీరెరుగుదురు."** - హెబ్రీ. 12:16,17

దేవుడు నీకనుగ్రహించిన ఆశీర్వాదములన్నీ జాగ్రత్తగా కాపాడుకోవాలి. నిన్ను నశింపజేసే పాపమేదైనా దానిని తొలగించుకోవాలి. ఒక్కపూట ఆహారముకొరకు ఏశావు జ్యేష్ఠత్వపు హక్కు కోల్పోయాడు. వాక్యము ధ్యానిస్తున్న మీలో తిండిపోతులుంటే ఇప్పటినుండి తక్కువగా తిని ఎక్కువగా ప్రార్థన చేస్తే ఏ కీడులో పడకుండ దేవుడు కాపాడుతాడు.

నీకు కడుపు నిండా ఆహారము లభించినప్పుడు, తిండిలేక ఆకలితో అలమటిస్తున్న వారిని జ్ఞాపకము చేసికోవాలి. ప్రపంచములో 60% మందికి సరియైన పోషకాహారము లభించడము లేదు. సోమాలియా దేశములో ప్రజలు ఆహారముకొరకు అలమటిస్తున్నారు. వారిని చూస్తే బక్కచిక్కి డొక్కంతా లోపలికి పోయి కనపడతారు. కాబట్టి దేవుడు నిన్ను సమృద్ధిగా దీవించినప్పుడు నీ ఆహారములో కొంత దరిద్రునికివ్వాలి. అట్టివాడు దీవెన పొందుతాడు. నీవే అతిగా తిని నీ శరీరము రోగములపాలు చేసేకంటే, నీవు మితముగా తిని నీ ఆహారములో కొంత దీనులకు, దరిద్రులకు ఇవ్వాలి. ఆహారము నీ ముందుకు వచ్చినప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ప్రార్థన చేసి ఆహారము తినాలి.

**"దయాదృష్టిగలవాడు తన ఆహారములో కొంత దరిద్రునికిచ్చును అట్టివాడు దీవెన నొందును."** - సామెతలు 22:9

చైనాలో కొన్ని కప్పలు బాగా తిని పొట్టపగిలి చనిపోతాయట. చావడానికే అవి తింటాయి. విశ్వాసి అలాగుండకూడదు. బ్రతకడానికి తినాలి కాని తినడానికే బ్రతకకూడదు. తిండి మీదకంటే దేవుని కార్యముల మీద ఆసక్తి కలిగియుండాలి. నీ దేహమును, ఆత్మీయ జీవితమును పాడుచేసే తిండిపోతుతనమును తొలగించుకోవాలి. ఆహారపు అలవాట్లు అదుపులో పెట్టుకొని ఆరోగ్యము కాపాడుకోవాలి. శరీరమును నియంత్రణలో ఉంచుకోవాలి. అధికముగా తిని మందకొండిగా ఉండి దేవుని శిక్షకు లోనవకుండ తక్కువగా తిని ఎక్కువగా దేవుని వెదకాలి.

**ప్రార్థన:** ప్రభువా, నా దేహమును చెరిపి రోగములపాలు చేసే తిండిపోతుతనమును మాలోనుండి తొలగించుకోవడానికి సహాయం చేయండి. నిగ్రహశక్తి దయచేయుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమేన్!


**దయచేసి గమనించండి**

**UPF Ph. 040-27624030 27624031, 29704032**

"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను చెక్ ద్వారా, డి.డి. ద్వారా మరియు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా మాకు పంపగలరు.

**యు.పి.ఎఫ్. ఆఫీసులో స్వైపింగ్ మిషన్ అందుబాటులో ఉంది.**

మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.

బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 13391100000946 Andhra Bank, Ramnagar.**

**IFSC Code ANDB0001339** ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ **ANDB0001339**

ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేదీ, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని సహస్రనామములు

గత సంచిక తరువాయి...

## 273. పరలోకమునుండి దిగివచ్చినవాడు

- యోహాను 3:13

**"పరలోకమునుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేడు. అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను"** - యోహాను 3:13-15

**'పరలోకము నుండి దిగివచ్చినవాడు'** ఇది ఆయన నామము. ఆయన పాపులము, బహునీచులమైన మనలను రక్షించాలని పరలోకము నుండి దిగివచ్చినాడు. ఈ నామముతో దేవుని స్తుతించాలి, ప్రార్థించాలి. దేవుడు నీకనుగ్రహించిన ఈ రక్షణ భాగ్యమును భయముతో వణకుతో కొనసాగించాలనే జ్ఞానము పొందాలి. తండ్రితో కూర్చునే విడిచిపెట్టకూడని ఆ గొప్ప భాగ్యమును విడిచిపెట్టి తన్నుతాను రిక్తునిగా చేసికొని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించి నిన్ను నన్ను రక్షించడానికి సర్వ మానవాళి పాప పరిహారార్థము పరలోకమునుండి భూలోకమునకు దిగివచ్చినాడు.

**"ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతి వాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను."** - ఫిలిప్పీ 2:6-11

**పరలోకము నుండి దిగివచ్చినవాడు** నామము ధ్యానించినప్పుడు ప్రభువు పట్ల ప్రేమతో, అభిమానముతో కృతజ్ఞతతో నీ హృదయము నిండిపోవాలి.

నీవు ఒక పూరి గుడిసెలో కడు పేదదానిగా, దీనురాలిగా నివాస ముంటున్నావు. ముఖ్యమంత్రి గారిని కలిసి ఆయనతో నీ భారమంతా పంచుకోవాలని ఆశించావనుకో, అదే రోజు హఠాత్తుగా ముఖ్యమంత్రి గారే నిన్ను చూడాలని నీ బాధలనుండి రక్షించాలని వస్తే ఎలాగుంటుంది? నీవు ఆయనను చూడటానికి వెళితే గంటల తరబడి వేచియుండాలి. కాని నీవనుకొనని విధముగా ఊహించని విధముగా ముఖ్యమంత్రిగారే నీమీద ప్రేమతో తన భోగభాగ్యములను విడిచిపెట్టి అధికారము హోదా శక్తి సామర్థ్యములు వదిలి ఆయనే తన సింహాసనము దిగి నీ పూరి గుడిసెలోకి వచ్చాడు. నీతో నివాసముంటు సహవాసము కలిగియున్నాడనుకోండి. నీకేది కావాలన్నా, ఆయనను నీవేది అడిగినా ఇవ్వడానికి సంసిద్ధముగా ఉన్నాడనుకోండి. ఇంక నీ సంతోషమునకు అవధులుంటాయా? ఒక ముఖ్యమంత్రి రావాలంటే సెక్రటరియేట్ నుండి వస్తాడేమో. కాని మన ప్రభువు పరలోకమునుండి వచ్చాడు. ఆయన దేవుడైయుండి తన దైవికమైన స్వరూపమును విడిచి మానవ రూపము దాల్చి దాసునిగా రిక్తునిగా ఈ లోకానికి వచ్చాడు. ఎందుకంటే ఎవరూ నశించకూడదని.

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"** - యోహాను 3:16

సాధారణముగా ప్రేమించే వ్యక్తి తాను ప్రేమించేవారికి ఏదో ఇవ్వాల్సి ఉంటుంది. దేవుడు లోకమును ఎంతగానో ప్రేమించి ఆయన కుమారునిచ్చాడు. అద్వితీయ కుమారునియందు విశ్వాసముంచువారు ఎవరును నశించకుండ దేవుడు తన కుమారుని అనుగ్రహించాడు.

పాతనిబంధనలో ఏవిధముగా మోషే అరణ్యములో ఇత్తడి సర్పము ఎత్తాడో ఆలాగుననే సిలువలో మనుష్యకుమారుడు ఎత్తబడ్డాడు.

**"అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను."** - యోహాను 3:14

ఆనాడు పాతనిబంధన కాలములో ఇశ్రాయేలు ప్రజలు తమ అరణ్య యాత్రలో దేవుడు చేసే ఆశ్చర్య క్రియలన్నిటిని చూస్తు అనుభవిస్తు మోషే మీద, దేవునిమీద సణుగుతుండేవారు. అప్పుడు దేవుని ఉగ్రత ప్రజలపైకి వచ్చేది. మోషే దేవునిచేత అభిషేకింపబడినవాడు. దేవునికి, మోషేకు విరోధముగా మాట్లాడి ఎదురు తిరిగి కీడు తెచ్చుకున్నారు. దేవుడు అది సహించలేక ఉగ్రుడై విషకరమైన తాపకరమైన సర్పములను ప్రజలలోనికి పంపిస్తాడు. అవి కరవగానే ప్రజలు చనిపోయారు.

కాగా ప్రజలు దేవునికిని మోషేకును విరోధముగా మాటలాడి ఈ అరణ్యములో చచ్చుటకు ఐగుప్తులోనుండి మీరు మమ్మునెందుకు రప్పించితిరి? ఇక్కడ ఆహారము లేదు, నీళ్లు లేవు, చవిచారములు లేని యీ అన్నము మాకు అసహ్యమైనదనిరి. అందుకు యెహోవా తాపకరమైన సర్పములను ప్రజలలోనికి పంపించాడు. అవి కరవగానే ప్రజలు చనిపోతున్నారు. దేవుని బిడ్డలకు విరోధముగా మాట్లాడేదంతా మాట్లాడి శ్రమ రాగానే క్షమాపణ అడుగుతు దేవుని బిడ్డ పాదాలమీద పడుతున్నారు. శ్రమ రాగానే బుద్ధి వస్తుంది. మేము నీకును యెహోవాకు, విరోధముగా పాపము చేశాము. మా మధ్యలోనుండి యెహోవా తాపకరమైన విషసర్పములను తొలగించునట్లు దేవునికి మొఱ్ఱపెట్టమని అడుగుతున్నారు.

**"కాబట్టి ప్రజలు మోషే యొద్దకు వచ్చి - మేము యెహోవాకును నీకును విరోధముగా మాటలాడి పాపము చేసితిమి; యెహోవా మా మధ్యనుండి ఈ సర్పములను తొలగించునట్లు ఆయనను వేడుకొనుమనిరి"** - సం.కాం. 21:7

పాపము చేసింది ప్రజలు, ప్రార్థన చేసేది మోషే. దేవుని సేవకులు, ఎప్పుడూ ప్రజలకు దేవునికి మధ్య నిలువబడి విజ్ఞాపన చేస్తారు. మోషే ప్రార్థన విని, దేవుడు కనికరించి మోషేతో ఈ విధముగా సెలవిస్తాడు.

**"మోషే ప్రజలకొరకు ప్రార్థన చేయగా యెహోవా - నీవు తాపకరమైన సర్పమువంటి ప్రతిమను చేయించి స్తంభముమీద పెట్టుము; అప్పుడు కరవబడిన ప్రతివాడును దానివైపు చూచి బ్రదుకునని మోషేకు సెలవిచ్చెను. కాబట్టి మోషే ఇత్తడి సర్పమొకటి చేయించి స్తంభముమీద దానిని పెట్టెను.**

**అప్పుడు సర్పపుకాటు తినిన ప్రతివాడు ఆ యిత్తడి సర్పమును నిదానించి చూచినందున బ్రదికెను."** - సం.కాం. 21;8,9

దేవుడు - మోషేతో ఇత్తడి సర్పము చేయించి స్తంభముమీద పెట్టి సర్పకాటు తినిన ప్రతివాడు ఆ ఇత్తడి సర్పమును నిదానించి చూచుటవలన బ్రదుకుతారని సెలవిచ్చాడు. మోషే దేవుని మాట ప్రకారము ఇత్తడి సర్పము చేయించి స్తంభముమీద పెట్టాడు. దానిని నిదానించి చూచుటవలన ప్రజలు బ్రదికినారు. ఇత్తడి సర్పమును చూడగానే పాముకాటు విషము వదలిపోయింది. ఈ ఇత్తడి సర్పము రానున్న ప్రభువుకు గుర్తుగా పాత నిబంధనలో చూస్తున్నాము. నూతన నిబంధనలో యేసుప్రభువు పరలోకము నుండి దిగివచ్చి సిలువలో ఎత్తబడ్డాడు. యేసుప్రభువు ఆకాశమునకు భూమికిని మధ్య గొల్గొతా కొండపై సిలువకు వ్రేలాడదీయబడ్డాడు. ఏవిధముగా మోషే ఇత్తడి సర్పమును ఎత్తాడో అలాగే మనుష్యకుమారుడు ఎత్తబడ్డాడు. ఆనాడు పాముకాటుచేత విషముతో నిండుకున్న ప్రతిబిడ్డ ఇత్తడి సర్పమును చూడగానే విడుదల కలిగింది వారు బ్రదికినారు. ఈనాడు సాతాను కాటుకు బలియైన వారు సిలువతట్టు చూచినప్పుడు బ్రదుకుతున్నారు. అపవాది ఎవరిని మ్రింగుదునా అని గర్జించు సింహమువలె తిరుగుతున్నాడు. నీవు నశించ కుండునట్లు నిన్ను రక్షించడానికి యేసుప్రభువు పరలోకమునుండి దిగివచ్చాడు. సాతాను కాటువేస్తుంది. పాపముచేత తరుమబడుతున్న నీవు మరణించాలి. ఎందుకంటే పాపమువలన వచ్చు జీతము మరణము. నీ పాపముల నిమిత్తము రోగములు, శాపముల నిమిత్తము నీ బలహీనతల నిమిత్తము సర్వమానవాళి పాపపరిహారార్థము నీకు బదులుగా యేసుప్రభువు సిలువలో మరణించాడు. నీవు నిత్యజీవమునకు దాటుకుంటున్నావు. ఆనాడు అరణ్యములో ఇత్తడి సర్పమును ప్రజలు చూచినప్పుడు మరణమునుండి విడుదల పొందారు. అలాగే నీవు సిలువలో యేసుప్రభువు తట్టు చూచినప్పుడు మరణమునుండి నిత్యజీవములోకి దాటిపోతున్నావు. ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందుతాడు.

క్రిస్మస్ పండుగంటే చాలామందికి అర్థము కాదు. చాలా మంది విశ్వాసులు నామకార్థ క్రైస్తవులుగా పండుగ క్రైస్తవులుగా వుంటారు. ఒక సహోదరుని కాపరి అడిగాడట - నీవు గుడికి ఎన్నిసార్లు వస్తావని? ఆ సహోదరుడు మూడుసార్లని జవాబిచ్చాడట. బాప్తిస్మానికి, పెళ్లికి, చివరగా అంతిమయాత్రకు అన్నాడట. మనము అలాగుండకూడదు. పరలోకమునుండి దిగివచ్చిన వానిని ప్రతిరోజు చూడాలి. ఆయనతో సహవాసము కలిగియుండాలి. ఆయన సన్నిధి అనుభవించాలి. ఆయనను ఆత్మతో సత్యముతో ఆరాధించాలి. అప్పుడు పాపము, భయము, రోగము, శాపము, సమస్యలనుండి విడుదల కలుగుతుంది. గొప్పశక్తిగల దేవుని చూచినప్పుడు పరిశుద్ధాత్మతో నింపబడుతున్నాము. క్రిస్మస్ పండుగంటే మనము లోకానికి ప్రభువును చాటించాలి. ఆయన నామములు లోకానికి ప్రచురము చేయాలి. కొత్త బట్టలు, పిండివంటలు చేయడము ఇవన్నీ మామూలే. అయితే అన్యులకంటే నీవు చేసిన ఎక్కువేమిటి? విశ్వాసుల ప్రత్యేకత ఏమిటి? చీకటిలో అంధకారములో నశించిపోతున్న ఆత్మల భారము నీకుండాలి. ఇంటి ముందు నక్షత్రము వ్రేలాడదీస్తారు. చాలామందికి దాని అర్థమే తెలియదు. యేసుప్రభువు లోకరక్షకుడని లోకానికి వెలుగని చాటుతున్నాము. ఇరుగు పొరుగు వారికి పిండివంటలతో పాటు దేవుని నామముల పుస్తకము, క్యాలెండర్, వాగ్దానాలు పెట్టి పంపించాలి. దేవుని వెలుగు అన్యులకు చాటాలి.

**'పరలోకము నుండి దిగివచ్చినవాడు'** అనే నామముతో ప్రార్థించినప్పుడు. దేవా, నీవు నాకొరకు సమస్త వైభవమును వదిలి తండ్రితో కూర్చునే ఆ గొప్ప భాగ్యమును విడిచి పాపినైన నాకొరకు పరలోకమునుండి దిగివచ్చావు. నీ ప్రాణము బలిగా అర్పించావు. నాకొరకు నీ రక్తము కార్చావు. నా పాపముల నుండి రోగములనుండి విడుదల అనుగ్రహించావు. నా క్లిష్టమైన పరిస్థితులలో ఆపదలలో నాకు మార్గమయ్యావు. తండ్రితో బంధము ఏర్పరచావు. పరమ తండ్రిని అబ్బా, తండ్రీ అని పిలువడానికి మార్గమయ్యావు. నన్ను రక్షించావు. అలాగే నా బంధువులను, స్నేహితులను రక్షించమని ప్రార్థించాలి. ఎందుకు దేవుడు మనలను ఎంతగా ప్రేమించాడో ఆలోచిస్తే తల తిమ్మిరెక్కుతుంది. నేను మూడు సం॥లు దేవుడు లేడన్న నాస్తికురాలను. దైవజనుని కుటుంబములో పుట్టి దేవునికి విరోధమైన కార్యములు చేశాను. దేవుడు లేడని దేవునికి దూరముగా వున్నాను. అయినను ప్రభువు ప్రేమ నన్ను విడువక వెంటాడుతుంది. ఆయన ప్రేమచేత నన్ను రక్షించి, తన ఆత్మతో అభిషేకించి, తన అరచేతులలో నన్ను చెక్కుకున్నాడు. దేవుడు లేడన్న నానోటితో ఆయన వాక్యమును అందించే కృపను అనుగ్రహించాడు. నిత్యము నాకు తోడుగా ఉండి నన్ను నడిపిస్తున్నాడు. ఆయన ప్రేమను జ్ఞాపకము చేసుకుంటే నా హృదయము కరిగిపోతోంది. కన్నీటితో వందనాలు చెల్లిస్తాను. ఆయన పరలోకమునుండి నిన్ను నన్ను రక్షించడానికే. ఈ భువికి దిగివచ్చినాడు. పరలోకమునుండి దిగివచ్చిన వాడు అను నామముతో స్తుతించు, ప్రార్థించు, రక్షణ భాగ్యము పొందు.

చాలామందికి రెండో రాకడ గురించి చింత, ఆలోచన. మొదటి రాకడ గురించి అనేకులకు ఇంకా తెలియదు. వారింకా అంధకారములోనే ఉన్నారు. యేసుప్రభువు పరలోకమునుండి ఈ లోకానికి ఎందుకొచ్చాడో వారికి తెలియదు. రక్షింపబడి దేవుని వెలుగులో నడుస్తున్న మనమే వారికి తెలియజేయాలి.

## 274. మరణద్వారమున ప్రవేశించకుండ నన్ను ఉద్ధరించువాడు - కీర్తన 9:14

**"మరణద్వారమున ప్రవేశించకుండ నన్ను ఉద్ధరించువాడా, నన్ను ద్వేషించువారు నాకు కలుగజేయు బాధను చూడుము."** - కీర్తనలు 9:14

ఈ నామము నన్ను చాలా బలపరచింది. నేను అనారోగ్య పరిస్థితిలో ఉన్నప్పుడు ఈ నామము ప్రభువు నాకనుగ్రహించాడు. మరణద్వారమున ప్రవేశించకుండ నన్ను ఉద్ధరించువాడు. ఆయన నామమిది. మరణము యొక్క తాళపు చెవులు ఆయన స్వాధీనములో ఉన్నాయి. ఆయన సెలవు లేకుండా నీకు మరణము సంభవించదు. జీవమరణములు ఆయన వశములో ఉన్నాయి. నీ ప్రాణాత్మ దేహములను కాపాడేశక్తి ప్రభువుకు ఉంది.

పాపమువలన వచ్చు జీతము మరణము. ఆ మరణమును కొట్టివేసి నిన్ను నిత్యజీవములోనికి దాటించడానికే ఆయన పరలోకమునుండి దిగివచ్చాడు. మరణమంటే యేసుప్రభువు బిడ్డలకు భయము లేదు. మరణము నీవు పరలోకము వెళ్లడానికి ఒక ప్రమోషన్ వంటిదే. విదేశాలకు వెళ్లాలంటే ఏ విధముగా పాస్‌పోర్టు, వీసా కావాలో అలాగే పరలోకమునకు వెళ్లడానికి మరణము ఒక వీసా లాంటిది. నీ కొరకు ప్రాణము పెట్టిన ప్రభువు దగ్గరకు వెళ్లడానికి విమానము రెడీగా వుంటే ఎవరయినా దుఃఖిస్తారా? నా ప్రభువు దగ్గరకు వెళుతున్నానని సంతోషిస్తాము. అందుకే క్రైస్తవ కుటుంబములో ఎవరయినా చనిపోతే పాటలు పాడి దేవుని మహిమపరుస్తారు. అందరనుకుంటారు వీరికేదో మతి చెడిందని. వారికి తెలియదు. మనకొక నిరీక్షణ వుందని. చనిపోయిన వారిని తిరిగిచూస్తామనే నిరీక్షణ కలిగి యున్నాము. మరణము జీవమునకు ఒకమెట్టు. మరణంద్వారా నిత్యజీవము లోకి ప్రవేశిస్తున్నాము.

మరణద్వారమున ప్రవేశించకుండ నిన్ను ఉద్ధరించువాడు – నీవు నిత్య మరణము పొందకుండ నిన్ను రక్షించి నిత్యజీవమునకు వారసులుగా చేస్తున్నాడు. ఎందుకంటే నీవు యేసుప్రభువునందు విశ్వాసముంచుచున్నావు. నీవు మరణద్వారమున ప్రవేశించకుండ యేసుప్రభువు నిత్యజీవములోకి దాటిస్తున్నాడు. వార్తా పత్రికలలో చూస్తే సమస్యలకు తాళలేక ఎంతో మంది ఆత్మహత్య చేసికొని చనిపోతున్నట్లు చదువుతాము. వారిక సమస్యలతో నిలువబడి ఎదుర్కొని జీవించే శక్తిలేక చనిపోతున్నారు. కాని విశ్వాసులు సమస్యలకు తాళలేక ఆత్మహత్య చేసికొని చనిపోయినట్లు ఎక్కడా వినలేదు. విశ్వాసులకు చావు తలంపులు రాకూడదు. ఎందుకంటే వారిలో ప్రభువు జీవముంది. వాళ్లకు సహాయముగా ప్రభువుంటున్నాడు. మరణద్వారమున ప్రవేశించకుండ దేవుడు వారిని ఉద్ధరిస్తున్నాడు.

పౌలు భక్తుడు కొరింథీ సంఘమునకు ఈ విధముగా వ్రాశాడు.

**"క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు - విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము; పాపముకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక"**

–1 కొరింథీ 15:53–57

క్రీస్తునందున్న మనకు జయము నిశ్చయము. మనకు మరణ భయము లేదు. సిలువలో మరణ భయము సమసిపోయింది. యేసు ప్రభువు మరణమును జయించి తిరిగి లేచాడు. మరణపు ముల్లు సిలువలో విరువబడింది. మరణం మ్రింగివేయబడింది. అందుకే మనము మరణమునకు భయపడటములేదు. పాపమువలన వచ్చు జీతము మరణము. నిత్య నరకమునకు వెళ్లవలసిన మనలను, ఆయన మరణద్వారమున నిలిచి మనలను ఉద్ధరించి నిత్యజీవమునకు వారసులుగా చేశాడు. నిత్యరాజ్యమునకు చేర్చాడు. అందుకే ఓ మరణమా నీ ముల్లెక్కడ? నీ విజయమెక్కడ? అని సవాలుగా అడుగుతున్నాడు. క్రీస్తునందున్నవారికి ఎల్లప్పుడు జయమే అనుగ్రహిస్తాడు. దేవుని బిడ్డలకు ఏది సంభవించినా అన్నీ మేలు కొరకే. ఆయన బిడ్డలకు ప్రతి విషయములో జయము నిస్తాడు.

**"దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగు చున్నవని యెరుగుదుము"** – రోమా 8:28

ఎంతోమంది చావు తలంపులతో ఆత్మహత్య చేసికొని చనిపోవాలని నా దగ్గరకు వస్తారు. మరణద్వారమున ప్రవేశించకుండ నిన్ను ఉద్ధరించువాడు ఆయనే అని చెప్పి యేసుప్రభువు గొప్ప శక్తిగల నామములో ప్రార్థన చేయగానే వారిలోనుండి చావు తలంపులు తొలగిపోయి జీవములోనికి దాటుకుంటున్నారు. వారు ఇప్పుడు సువార్తీకులై సువార్త ప్రకటిస్తున్నారు. ఎన్నో నూతన ఆత్మలను సంఘమునకు చేరుస్తున్నారు. వారు పొందిన జీవము ఇతరులకు అందిస్తున్నారు. నేను ప్రార్థన చేసిన నూనెను రోగులను దర్శించి ప్రార్థనచేసి వారిమీద పూయగానే రోగులు స్వస్థత పొందుతున్నారు. వారు కూడ సేవకులయిపోయినారు. మరణము కావలసినవారు, జీవము పొందిన అగ్నిలోనుండి లాగినట్లు అనేకులను నిత్యనరకాగ్నిపాలు కాకుండ తప్పిస్తున్నారు. నిత్యజీవము పొందడానికి మార్గము చూపుతున్నారు. దేవునికి స్తోత్రము. సువార్తసేవ అంటే ఇదే. యేసుప్రభువును లోకానికి చూపిస్తున్నావు. ఆయనయందు విశ్వాసముంచువారు నశింపక నిత్యజీవము పొందుతారని ప్రకటిస్తున్నావు. అంధకారములో అలమటిస్తున్నవారికి ప్రభువు వెలుగును చూపుతున్నావు. నిత్యమరణములోనుండి జనాలను నిత్యజీవమునకు దాటిస్తున్నావు.

యు.పి.ఎఫ్.కి వచ్చేవారికి ఎవరికీ మరణ భయము వుండకూడదు. ధైర్యముగా దేవునికి మహిమకరముగా దేవుని స్తుతిస్తు మరణమును ఎదుర్కోవాలి. బ్రతుకుట క్రీస్తు చావైతే లాభమనాలి. పిరికివాడు దినమునకు వెయ్యిసార్లు మరణిస్తాడు. దేవుని బిడ్డ చిరునవ్వుతో మరణము ఎదుర్కొనాలి. ఈ గూడు వదిలి ఆత్మ నిత్యజీవమునకు పరలోకములో తండ్రియొద్దకు చేరుకుంటుంది. ఒక సహోదరి నా దగ్గరకు వచ్చి, సిస్టర్ నాకొరకు ప్రార్థన చేయండి నాకు క్యాన్సర్ వస్తుందేమోనని భయముగా వుందంది. మళ్ళీ చూస్తే విశ్వాసురాలు. ఏదో రోగము వస్తుంది చస్తానని భయం, భయం. నీ విశ్వాస మెక్కడ? నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవిస్తాడు. రేపు ఏమవుతుందో ఎవరికీ తెలియదు. విశ్వాసముద్వారా అడుగువేస్తున్నావు. పేతురు నీళ్ల మీద నడిచినట్లు నీవు నడుస్తున్నావు. విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపు చూస్తున్నావు. కనుక భయపడక ముందుకుసాగాలి. అప్పుడే అన్యజనులు నీలో ఉన్న దేవునితట్టు ఆకర్షితులవుతారు. నీవే భయము, పిరికితనముతో వుంటే ఇతరులు ఏలాగు రక్షింపబడతారు. నీలో ఉన్న దేవుని వెలుగుకు అన్యజనులు ఆకర్షింపబడి ఆయన సన్నిధికి పరుగెత్తి వస్తారు.

యేసుప్రభువు జీవము సమృద్ధియైన జీవము నివ్వడానికే వచ్చాడు. క్రైస్తవులుగా విశ్వాసులుగా ఒక వ్యక్తిని ప్రభువు మార్గములో నడిపితే వాడు ప్రభువులోనికి వచ్చి రక్షింపబడి జీవము పొందుతాడు, అనేక పాపాలు చేయకుండ వారిని రక్షిస్తావు.

**"నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యమునుండి తొలగి పోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించినయెడల, పాపిని వాని తప్పుమార్గమునుండి మళ్లించువాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను"**

– యాకోబు 5:19,20

పాపులను అవిశ్వాసులను ప్రభువు తట్టు మరల్చినప్పుడు వారు వారి పాపములనుండి విడిపింపబడి నిత్యజీవమునకు వారసులయిపోతున్నారు. మరణమునకు ప్రతిగా జీవము పొందుతున్నారు. ప్రభువునందు మన ప్రయాసము ఏనాడు వ్యర్థము కాదు. ప్రభువుకొరకే వెలగాలి. ప్రభువు పనులు చేయాలి. రోగులను పరామర్శించాలి. వారికొరకు ప్రార్థించాలి. క్రుంగిన తోటి విశ్వాసులను దర్శించి పరామర్శించి ఆదరించాలి. వారిని విశ్వాసముతో బలపరచాలి. ప్రభువు పాటలు పాడాలి. నీతిమంతుని గృహములోనుండి రక్షణనుగూర్చిన సునాదము వినిపించాలి. నీ పాట ద్వారా ఇతరులు రక్షింపబడతారు. ఎందుకంటే ప్రతి పాట ప్రభువును గూర్చిన ఒక సందేశమే. నిన్ను బట్టి ఇతరులు మరణమునుండి రక్షింపబడాలి.

**'మరణద్వారమున ప్రవేశించకుండ నన్ను ఉద్ధరించువాడు'** అను నామముతో స్తుతించాలి. ఒకవేళ మరణ భయము నీలో ఉంటే ఈ నామమెత్తి ప్రార్థించు. ఒకవేళ ఇంకా నీ గృహములో రక్షింపబడని వారుంటే వారి ఆత్మ నిత్యనరకాగ్ని పాలుకాకుండా నిత్యమరణమునుండి వారిని రక్షించమని ప్రార్థించు. తప్పకుండ ఆయన నీ ప్రార్థనలు విని నిన్ను ఉద్ధరిస్తాడు. ❀

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 114. "రాజులు గ్రహించి లేచెదరు, అధికారులు నీకు నమస్కారము చేసెదరు? - యెషయా 49:7

**"ఇశ్రాయేలు విమోచకుడును పరిశుద్ధ దేవుడునగు యెహోవా మనుష్యులచేత నిరాకరింపబడినవాడును జనులకు అసహ్యుడును నిర్దయాత్ముల సేవకుడునగువానితో ఈలాగు సెలవిచ్చుచున్నాడు. - యెహోవా నమ్మకమైనవాడనియు, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకొనెననియు రాజులు గ్రహించి లేచెదరు అధికారులు నీకు నమస్కారము చేసెదరు."** - యెషయా 49:7

ఇది ఎంత గొప్ప వాగ్దానము! ఘనతకు సంబంధించిన వాగ్దానము. It is related to honour and glory. **"ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకొనెననియు రాజులు గ్రహించి లేచెదరు అధికారులు నీకు నమస్కారము చేసెదరు."** అని దేవుని వాగ్దానము. మనము ఈ వాగ్దానము పొందాలంటే దేవుని మాట వినాలి. దేవుని నమ్మాలి. దేవుడు నమ్మకమైనవాడు. మాట ఇచ్చి మాటను నెరవేర్చేవాడు. మనము మనుష్యుల మాట నమ్ముతాము కాని దేవుని మాట వినాలి దేవుని నమ్మాలి దేవుడు నమ్మకమైనాడు. మాట ఇచ్చి మాటను నెరవేర్చేవాడు. మనము మనుష్యుల మాట నమ్ముతాము కాని దేవుని మాట నమ్మము. మనుష్యులు మాట తప్పుతారు, మోసగిస్తారు. కాని దేవుడు మాట తప్పడు. నిన్ను మోసగించడు. ఆయన అబద్ధమాడనేరని దేవుడు సత్యవంతుడు. ఆయన వాగ్దానములు ఎన్ని ఉన్నను అవి అన్నియు యేసుక్రీస్తునందు అవును, ఆమేన్ అన్నట్టుగా ఉన్నవి. దేవుడు మనలో ఉంటే మనము యథార్థముగా నమ్మకముగా ఆయనను సేవిస్తూ పరిశుద్ధ జీవితము జీవిస్తున్నట్లయితే, రాజులు - నిన్ను దేవుడు ఏర్పరచుకున్నాడని గ్రహించి లేచి నిలబడతారు. అధికారులు నీకు నమస్కారము చేస్తారు. సాధారణముగా రాజులను, అధికారులను చూచినప్పుడు మనము లేచి వారికి నమస్కరిస్తాము. కాని దేవుని బిడ్డలను దేవుడు ఏ విధముగా ఘనపరుస్తానని అంటున్నాడంటే.. రాజులే నిన్ను చూచి లేచి నిలబడతారు. అధికారులు నీకు నమస్కారము చేస్తారు. దేవుని ఘనపరచేవారిని దేవుడు ఘనపరుస్తాడు. ఈ వాగ్దానము నా జీవితములో నెరవేరింది. నేను బ్యాంక్‌లో పనిచేస్తూ దేవుని సేవ చేస్తున్న దినములలో నేను బ్యాంక్‌లో అడుగుపెట్టగానే నాకు నమస్కరించేవారు. మా (ఎం.డి) మేనేజింగ్ డైరెక్టర్ నా దగ్గరకు వచ్చి (Please Pray for me) నా కొరకు ప్రార్థన చేయండి అనేవాడు. వారికి తెలుసు నేను దేవుని బిడ్డనని, దేవుని సేవ చేస్తున్నానని, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నన్ను ఏర్పరచుకున్నాడని వారు గ్రహించి లేచి నమస్కారము చేసేవారు. ఇది నా జీవితములో నెరవేరిందంటే తప్పకుండ మీ జీవితములోకూడ నెరవేరుతుంది. మీ చేతిలో ఉన్న పరిశుద్ధ గ్రంథమే నా చేతులలోకూడ ఉంది. దేవుని వాక్యములో ఉన్న వాగ్దానములలో మార్పులేదు కాని వాటిని స్వతంత్రించుకోవడానికి దేవునిలో విశ్వాసముండాలి. ప్రార్థన చేయాలి. పవిత్రమైన జీవితము జీవించాలి. వ్యర్థమైనవాటినన్నిటిని తొలగించుకోవాలి. యథార్థ హృదయముతో దేవుని పని చేసినప్పుడు దేవుడు నిన్ను ఘనపరుస్తాడు. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకున్నాడని రాజులు గ్రహించి లేచెదరు. అధికారులు నీకు నమస్కారము చేసెదరు.

ఇంగ్లాండ్ దేశపు మహారాణి అంటే ఆమె చేతిలో ఎంత అధికారముంటుంది! అందరూ ఆమెను చూసి భయపడతారు. ఆమెను గౌరవిస్తారు. కాని ఇగ్లాండ్ దేశపు మహారాణి 'జాన్ నాక్స్' అనే భక్తునికి భయపడేదట. ఒకసారి ఒక ఇంటర్వ్యూలో మీరు బ్రిటన్ దేశపు మహారాణియై యుండి ఒక సాధారణ దైవజనునికి భక్తునికి భయపడతారు ఎందుకని అడిగారట. అప్పుడు వారితో నేను భయపడేది ఆ భక్తునికి కాదు ఆ భక్తుడిలో ఉన్న గొప్ప దేవునికని చెప్పిందట. ఆయన సాధారణ దైవజనుడే కాని ఆయన సేవించేది అసాధారణమైన అపరిమితమైన సర్వశక్తిగల దేవుడిని. ఆయనలో ఉన్నవాడు ఈ లోకములో ఉన్నవాడికంటే గొప్పవాడని, అందుకే ఆ భక్తుడంటే భయము, గౌరవము అని ఇంటర్వ్యూ చేసేవారికి చెప్పిందని చదివాను. ఆ భక్తుడితో ప్రార్థన చేయించుకోవడానికి ఇంగ్లాండ్ దేశపు మహారాణి అతని దగ్గరకు వెళ్లి అతని ముందు మోకరించేదట. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకున్నాడని రాజులు గ్రహించి లేచెదరు. అధికారులు నీకు నమస్కారము చేసెదరని దేవుని వాగ్దానము. తప్పకుండ నెరవేరుతుంది. దేవునికి స్తోత్రము. హల్లెలూయ.

ఈ రోజులలో జనములు పాస్టర్‌లను గౌరవించడము లేదు సరి కదా వారిని కొట్టడానికి వారిమీదకు లేస్తున్నారు. దేవుని సేవకులలో దేవుని చూడటము లేదు. నేడు సేవకులమంటూ అక్రమము చేస్తున్నారు. అందుకే ప్రజలు వారిని గౌరవించడము లేదు. తప్పు పాస్టర్లదే. వారు దేవుని వాక్యానుసారముగా జీవించడము లేదు. ఒక దేశపు మహారాణి జాన్‌నాక్స్ అనే భక్తునికి భయపడుతుంది. ఆయనలో దేవుడున్నాడని ఆయన గొప్ప దైవజనుడని దైవజనులము అంటున్నవారు వారి జీవితములు ఎలా ఉన్నాయో ఎవరికి వారే స్వపరీక్ష చేసికోవాలి. ప్రజలు మనలో దేవుడిని చూడగలుగుతున్నారా? దైవశక్తిని అనుభవిస్తున్నారా?

అమెరికా దేశపు మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ ఇరాక్ దేశముమీద యుద్ధము ప్రకటించక ముందు - నేను బిల్లీగ్రాహమ్ దగ్గరకు వెళ్లి ప్రార్థన చేయించుకుంటానని అన్నప్పుడు వైట్ హౌస్‌లో ఉన్నవారు - మీరు అమెరికా దేశపు అధ్యక్షులైయుండి ఒక సాధారణమైన మనిషి దగ్గరకు వెళ్లడమేమిటి? ఒక్క ఫోన్ చేస్తే ఆయనే మీ దగ్గరకు వస్తాడని అంటే అప్పుడు వైట్ హౌస్ సభ్యులతో జార్జ్ బుష్ అన్నాడట - బిల్లీగ్రాహమ్ గారు గొప్ప దైవజనుడు. ఆయన సేవించే దేవుడు సర్వశక్తిగల దేవుడు. నేను బిల్లీగ్రాహమ్‌లో ఉన్న గొప్ప దేవుని దగ్గరకు వెళుతున్నానని చెప్పారు దేవునికి స్తోత్రం! నీవు పరిశుద్ధాత్మపూర్ణుడవైతే ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకున్నాడని రాజులు గ్రహించి లేచెదరు. అధికారులు నీకు నమస్కారము చేసెదరు. కాని ఈ రోజులలో దైవజనులు, పాస్టర్లు -మంత్రులను, అధికారులను కలవడానికి వారి అపాయింట్‌మెంట్ కోసము గంటల తరబడి వేచియుండి వారి దగ్గరకు వెళ్ళి I am so and so pastor. I will run so and so church అంటూ వారిని వారు పరిచయము చేసుకునే స్థితి ఏర్పడింది. అయినా మంత్రులు ఉన్నతాధికారులు వారిని నిర్లక్ష్యముగా చూస్తున్నారు. ఎందుకంటే వారిలో దేవునిశక్తిని చూడలేకపోతున్నారు. They are unable to see the power of God in them. దేవుని సేవకులని పిలువబడేవారిలో దైవశక్తిని చూడటము లేదు. కాబట్టి వారు గౌరవించడము లేదు. నీవు దేవుని బిడ్డవైతే స్త్రీవైనా, పురుషుడవైనా నీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాడికంటే గొప్పవాడు. దేవునికి స్తోత్రము! దేవుని ఆత్మచేత నడిపింపబడే దైవజనులు పరిశుద్ధాత్మపూర్ణులు, దేవునిశక్తితో నింపబడే దైవజనులద్వారా దేవునిశక్తి కార్యములు జరుగుట చూచినప్పుడు రాజులు గ్రహించి లేచి నిలబడతారు. అధికారులు నీకు నమస్కారము చేస్తారు.

చాలా మంది నాకు ఫోన్‌చేసి – అమ్మా నా కొరకు ప్రార్థన చేయండి. ఆఫీసులో నాకు మెమో ఇచ్చారనో, ఛార్జ్‌షీట్ ఇచ్చారనో, లేకుంటే ఉద్యోగము నుండి సస్పెండ్ చేశారనో, ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ కావాలనో ప్రార్థన చేయమని అడుగుతుంటారు. మీరు దేవుని బిడ్డలైతే పవిత్రమైన జీవితము జీవిస్తూ యథార్థమైన మార్గములలో నడుచుకుంటూ దేవునికి భయపడువారైతే అధికారులు నీకు విరోధముగా వ్రాయడానికి భయపడతారు. నేను బ్యాంక్‌లో పనిచేస్తూ కొన్ని సంవత్సరములు దేవుని సేవచేశాను. సేవా బాధ్యతలు కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించవలసి వచ్చేది. చాలాసార్లు సేవ నిమిత్తము బ్యాంకుకు లీవ్ పెట్టేదానిని. నా లీవ్స్ చాలా ఎక్కువైపోయాయి. అధికారులకు ఏమి చేయాలో అర్థము కాక నాకు విరోధముగా పై అధికారులకు కంప్లైంట్ చేయాలనుకొనేవారు. నాకు మెమో ఇవ్వాలని ప్రయత్నించేవారు. ఒకసారి మా మేనేజింగ్ డైరెక్టర్ తన క్యాబిన్‌లోకి పిలిచి మీరు ఇన్ని లీవ్‌లు తీసికుంటే చాలా కష్టము. ఇది బ్యాంక్ రూల్సుకు విరుద్ధము. మీమీద ఛార్జి తీసికోవలసి వస్తుందని చెప్పినప్పుడు నేను ప్రార్థనచేసికున్నాను. ప్రభువా, రాజులు అధికారులు నీ వశములో ఉన్నారు. రూల్స్, రెగ్యులేషన్స్ అన్నీ నీ వశములో ఉన్నాయి. అధికారుల హృదయమును నీ చిత్తవృత్తి చొప్పున త్రిప్పే దేవుడవు. నేను నీ సేవ చేస్తున్నాను. నీ సేవ నిమిత్తము అధికమైన లీవ్స్ తీసికున్నాను. కాబట్టే అధికారులు నామీద ఎలాంటి చర్య తీసికోకుండ వారి హృదయములలో కార్యము చేయమని ప్రార్థన చేశాను. ఎంత గొప్పదేవుడు! మనము ఆరాధించి సేవించే దేవుడు. ఆయన వాగ్దానములు నమ్మదగినవి. మరుసటిరోజు బ్యాంక్‌కి వెళ్లినప్పుడు మా మేనేజింగ్ డైరెక్టర్ నన్ను పిలిచి అదేమిటో జాయ్ నీకు విరోధముగా వ్రాయడానికి పేపర్ పెన్ను తీసికుంటే గుండెలో ఏదో భయమనిపిస్తుంది. పెన్ను ఎత్తలేకపోతున్నాను అనగానే నేను దేవుని స్తుతించాను. నాకు విరోధముగా వారు ఏమి చేయలేకపోయారు. ప్రార్థించేవారికి అధికారులు భయపడతారు. దేవునికి స్తోత్రము!

ఒక సహోదరి వ్రాసిన ఉత్తరములో అమ్మా, నేను ట్రాన్స్‌ఫర్ కోసము ఎన్నో సంవత్సరాలనుండి ప్రయత్నిస్తున్నాను. భర్త, పిల్లలతో కలసి ఉండాలని ఆశిస్తున్నాను. నాకొరకు ప్రార్థన చేయమని ఫోన్‌చేసి, ఫోన్‌లో ప్రార్థన చేయించుకున్నదట. మీరు ప్రార్థన చేసిన కొద్ది రోజులలోనే దేవుడు అద్భుతము చేశాడు. నాకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి. ప్రార్థించిన మీకు వందనములు తెలియజేస్తున్నాను. కృతజ్ఞతగా చిన్న కానుకను ఎం.ఒ. ద్వారా పంపుతున్నాను. నాకు వీలైనప్పుడు మీ సంఘమునకు వచ్చి సాక్ష్యమిచ్చి ప్రజలందరియెదుట దేవుని నామమును ఘనపరుస్తాను అని వ్రాసింది. దేవునికి స్తోత్రములు. ప్రభుత్వములు, రాజులు, అధికారులు చట్టములు శాసనములు ప్రార్థించే దేవుని బిడ్డల చేతులలో ఉన్నాయి. నీవు దేవుని చేతిలో ఉన్నావు. రాజులు అధికారుల హృదయమును దేవుడు తన చిత్తవృత్తి చొప్పున త్రిప్పగలడు. కొందరు ఆఫీస్‌లో బాస్‌ను ఎదుర్కొనడానికి భయపడతుంటారు. అట్టివారు ఈ వాగ్దానమెత్తి పట్టి ప్రార్థించాలి.

**"యెహోవా చేతిలో రాజు హృదయము నీటి కాలువవలెనున్నది. ఆయన తన చిత్తవృత్తి చొప్పున దాని త్రిప్పును."** – సామెతలు 21:1

ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకున్నాడని రాజులు గ్రహించి లేచెదరు. అధికారులు నీకు నమస్కారము చేసెదరని దేవుని వాగ్దానము. ఈ వాగ్దానము నీ జీవితములో నెరవేరాలంటే నీతిగా జీవించాలి. అవినీతి కార్యములు చేసేవారికి దేవుడు తోడుండడు. ఆయన వాగ్దానములు వారిపట్ల నెరవేరవు. దేవునికి విధేయులై దేవుని మాట వినేవారికి దేవుడు దగ్గరకు వెళ్లడానికి ఆయన సన్నిధిలో ప్రార్థన చేయడానికి ధైర్యముంటుంది. నాకు ఇద్దరు కుమారులు. రెండవ కుమారుడు తండ్రి దగ్గరకు ధైర్యముగా వెళ్లి, డాడీ నాకది కావాలి, ఇది కావాలని ధైర్యముగా అడుగుతాడు. ఎందుకంటే వాడు వాళ్ల డాడీ ఎలా చెబితే అలా వింటాడు. పెద్దకుమారుడు తండ్రి దగ్గరకు నేరుగా వెళ్లడు. తండ్రితో మాట్లాడటానికి నేను మధ్యవర్తిగా ఉండాలి.

**"ప్రియులారా, మన హృదయము మనయందు దోషారోపణ చేయనియెడల దేవునియెదుట ధైర్యముగలవారమగుదుము. మరియు మనమాయన ఆజ్ఞలు గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయనవలన మనకు దొరుకును."**

– 1 యోహాను 3:21,22

మన జీవితములలో దేవుని కలిగియుండుట గొప్ప ధన్యతైయుంది. యెహోవా తమకు దేవుడిగాగల జనులు ధన్యులు. దేవుని భయమే మనకు గొప్ప ఐశ్వర్యము. **"నాకైతే నా దేవుని పొందు ధన్యకరము నీ సర్వకార్యములను నేను తెలియజేయునట్లు నేను ప్రభువైన యెహోవా శరణుజొచ్చియున్నాను."** – కీర్తనలు 73:28 అని కీర్తనకారుడు అంటున్నాడు. ఇట్టి జ్ఞానము తెలివి ప్రతి ఒక్కరు పొందాలని ప్రార్థన చేస్తున్నాను. వ్యర్థమైన వాటికొరకు, తుచ్ఛమైన అభిలాషలకొరకు గొప్ప దేవుని ఆయన సన్నిధిని నిర్లక్ష్యము చేయకూడదు. అందుకే మనుష్యుల ఎదుట నిలిచేశక్తికూడ లేకుండ అయిపోతున్నారు. దేవుని వాగ్దానమైతే – రాజులు గ్రహించిలేచెదరు, అధికారులు నీకు నమస్కారము చేస్తారని. ఈ వాగ్దానము మనలో నెరవేరాలంటే మనము దేవుని శక్తితో నింపబడి దైవకార్యములు జరిగించాలి. పవిత్రమైన జీవితము జీవించాలి. ప్రజలు నీలో నివసిస్తున్న గొప్ప దేవుని శక్తిని అనుభవించాలి. అప్పుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకున్నాడని రాజులు గ్రహించి లేచెదరు. అధికారులు నీకు నమస్కారము చేసెదరు. ❀

## వి.బి.యస్. - 2018

ప్రతి సంవత్సరంవలె ఈ సంవత్సరం 15 ఏప్రిల్ నుండి 24 ఏప్రిల్ వరకు ప్రతిరోజు ఉ॥ 7 గం॥ ల నుండి 10 గం॥ల వరకు "అద్భుత సత్యాలు" అనే అంశముపై చిన్నపిల్లల కార్యక్రమము (వి.బి.యస్.) యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయంలో జయకరంగా జరిగింది.

4 సం॥ల నుండి 16 సం॥ల వయస్సుగల బాలబాలికలు దాదాపుగా 250 మంది పాల్గొని దేవుని మహిమపరచారు. ప్రతిరోజు అల్పాహారము, 23.4.2018 న ప్రేమ విందు ఏర్పాటు చేయబడింది. చివరిరోజు వాలిడిక్టరీ ఫంక్షన్ జరిగింది. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం జరిగింది.

## వి.బి.సి. - 2018

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎప్పటివలె వి.బి.సి. 2018, మే 21 వ తేదీ నుండి మే 26 వ తేదీ వరకు ప్రతిరోజు ఉ॥ 7 గం॥లనుండి 10 గం॥ల వరకు ఎంతో జయకరంగా జరిగింది. 16 సం॥ల నుండి 25 సం॥ల వయస్సుగల యువతీ యువకులు పాల్గొన్నారు. "యౌవనములో కాడిమోయుట నరునికి మేలు" విలాప. 3:27 అనే అంశముపై దైవజనులు యౌవనస్థులకు వాక్యోపదేశం చేశారు. ప్రతిరోజు అల్పాహారం, చివరి రోజు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. 27.5.2018 ఆదివారం సా॥ 4 గం.లకు ఉస్మానియా గార్డెన్‌లో వాలిడిక్టరీ ఫంక్షన్ జరిగింది. బహుమతి ప్రధానం కూడా జరిగింది.

**ఆద్యంతం కార్యక్రమాన్ని ఉత్సాహంగా జయకరంగా జరిగించినందుకు సమస్త ఘనత మహిమ దేవునికే చెల్లిస్తున్నాము.**

# దేవుని వెయ్యి ఆదేశములు

## 138. "మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి." – అపొ.కా. 1:4

యేసుప్రభువు పరిశుద్ధాత్మను పొందుటకు కనిపెట్టుకొని ఉండాలని శిష్యులను ఆదేశిస్తున్నాడు. మీరు పరిశుద్ధాత్మ శక్తిని పొందకుంటే సేవచేయలేరు. సేవలో వచ్చే నిందలు, హింసలు, దెబ్బలు, బాధలు, హేళనలు, దూషణలు, చెడ్డమాటలు, ఇబ్బందులు, ఇరుకులు, క్లిష్టపరిస్థితులు, ఆకలిదప్పులు, వస్త్రహీనత, ఉపద్రవము, చెరసాల, దుఃఖం, ఎడబాటు, మరణము సహించాలంటే పరిశుద్ధాత్మ శక్తి పొందాలి. ఆషామాషీగా సేవకు బయలుదేరకూడదు. యేసు ప్రభువు **"– ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను."** – లూకా 9:23 అని చెప్పాడు. చాలా మందికి సేవ చేయాలని ఆశ. ఏ ఉద్యోగము లేకపోతే ఇదే పనని సేవకు పూనుకొని ఓడిపోతారు. అంతము మట్టుకు కొనసాగించలేరు. ఆరంభించి కొన్ని నెలలు లేదా కొన్ని సంవత్సరాల మట్టుకు ఈడ్చుకొని వచ్చి ఆ తరువాత విసికి, వేసారి కుప్పకూలిపోతారు. కాని పరిశుద్ధాత్మతో నింపబడినవారు ఒక్కసారి దేవుడు పిలిస్తే తుదిశ్వాస వరకు దేవుని సేవను కొనసాగిస్తారు. మరణమైనను భయపడరు. హతసాక్షులుగా మారవలసి వచ్చినా వెనుదీయరు. లోకమంతా సువార్త చాటించాలనే మీ ఉద్దేశము బాగానే ఉంది గాని మొదట యెరూషలేములో ఉండి పరిశుద్ధాత్మకొరకు కనిపెట్టుడని ప్రభువు శిష్యులకు చెబుతున్నాడు. **"పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతములవరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను."** – అపొ.కా. 1:8. పరిశుద్ధాత్మను పొందకుండ సేవకు బయలుదేరేవారికి ఇది మంచి ఆదేశం. మొదట పరిశుద్ధాత్మచేత నింపబడాలి. దేవుడు నన్ను సేవకు పిలిచినప్పుడు నేను దర్శనమునకు లోబడి బయలుదేరాను. అప్పుడు దేవుడు నాకు మరొక దర్శనమును ఇచ్చాడు. దర్శనంలో ఒక క్రొత్తదైన పెద్ద వాహనము, దానికి 16 టైర్లు ఉన్నాయి. పెయింట్ వేయబడి చక్కగా ఉంది. కాని ముందుకు పోవడము లేదు. ఎందుకని వాహనం క్రింద చూస్తే టైర్లలో గాలిలేదు. అప్పుడు దేవుడు పరిశుద్ధాత్మ శక్తితో నింపబడి ఉంటేనే నీవు ముందుకు సాగుతావు. కావున పరిశుద్ధాత్మశక్తి పొందు అని చెప్పాడు. పరిశుద్ధాత్మ అంటే కేకలు వేయడం కాదు. ఈ లోకములోని పరిస్థితులు ఎలా ఉన్నా దేవుని చిత్తాన్ని నెరవేర్చడమే పరిశుద్ధాత్మశక్తి. ప్రకృతి చాలా ఘనమైన కార్యాలను ఎంతో నిశ్శబ్దంగా చేస్తుంది. నేను దేవుని ఆత్మపూర్ణతకొరకు అడిగి పొంది ఆయన మహా కృపవలన 25 సంవత్సరాలుగా దేవుని సేవ చేయగలుగుతున్నాను. సేవలో దేవుడు నాకు ఘనవిజయము ఇచ్చినందుకు దేవునికి నా వందనములు. పేతురుకూడ పరిశుద్ధాత్మను పొందుడని జనులకు చెప్పాడు. **"పేతురు మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను."** – అపొ.కా. 2:38,39. పరిశుద్ధాత్మ అంత ఉచితముగా లభించదు. మొదట నీవు యేసు ప్రభువు రక్షకుడని ఒప్పుకోవాలి. రక్షణ, బాప్తిస్మము పొందాలి. అప్పుడు పరిశుద్ధాత్మ అనే వరము అనుగ్రహింపబడుతుంది. దేవుడు పక్షపాతికాదు. పరిశుద్ధాత్మ వరము కేవలము యూదులకే పరిమితముకాదు. అన్యజనులకుకూడా ఇవ్వబడుతుంది. ఎవరు యేసుప్రభువు రక్షకుడని నోటితో ఒప్పుకొని బాప్తిస్మం పొంది సాక్షులుగా ఉంటారో వారు కనిపెట్టినప్పుడు తప్పక ఈ వరాన్ని పొందుతారు. **"ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను."** – లూకా 24:49. యేసుప్రభువు ఆరోహణము అవుతున్న సమయంలో పరిశుద్ధాత్మ వరంకొరకు కనిపెట్టుడని శిష్యులకు బోధించాడు. ఈ లోకంలో సేవచేయడానికి పరిశుద్ధాత్మశక్తి అవసరమా? నా అనుభవముద్వారా నేను చెప్పేదేమంటే ఒక విజయవంతమైన క్రైస్తవ కుటుంబాన్ని నడిపించాలంటే కూడా పరిశుద్ధాత్మ బలం కావాలి. కుటుంబాన్ని అదుపు చేయాలన్నా, కుటుంబ సభ్యులను దేవుని క్రమంలో నడిపించాలన్నా పరిశుద్ధాత్మశక్తి అవసరమే. ఒక భార్యగా, భర్తగా, కుటుంబ నాయకునిగా, కుటుంబ నాయకురాలిగా, తల్లిగా, తండ్రిగా కుటుంబాన్ని నడిపించుటకు ఈ శక్తి చాలా అవసరం. దేవునిచేత ఏర్పరచబడిన కుటుంబాలు, దేవుని శిక్షణలో ఉన్న కుటుంబాలు, చక్కగా కట్టబడిన కుటుంబాలతో దేవుని సంఘము కట్టబడుతుంది. అలాంటి సంఘాలతో దేవుని రాజ్యము కట్టబడుతుంది. పరిశుద్ధాత్మ వరాన్నిస్తాననేది యేసుప్రభువు వలన వినిన తండ్రి వాగ్దానము. కావున ఈ శక్తిలేనివారు ఈ వాగ్దానముకొరకు కనిపెట్టి ప్రార్థించాలి. కొందరు అరుస్తూ, కేకలు వేస్తూ అలాచేయని వారిని తక్కువగా అంచనా వేస్తుంటారు. ఆత్మలేనివాడు నా వాడు కాదని తోటివారిని దుఃఖపరుస్తుంటారు. అలా చేసి పరిశుద్ధాత్మను దుఃఖపరచడంద్వారా నీకు క్షమాపణ దొరకదు.

**"మనుష్యులుచేయు ప్రతిపాపమును దూషణయు వారికి క్షమింపబడును గాని ఆత్మ విషయమైన దూషణకు పాపక్షమాపణ లేదు. మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలదుగాని పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణ లేదు."** – మత్తయి 12:31,32. కావున నీవు ఇతరులకు ఏ తీర్పు తీర్చొద్దు. పరిశుద్ధాత్మను పొందుడనేది దేవుని వాగ్దానము. కాబట్టి కనిపెట్టాలి, ఉపవసించాలి, ప్రార్థించాలి. అప్పుడు దేవుడు నిన్ను తన ఆత్మతో నింపుతాడు.

## 139. "ఆత్మసంబంధమైన వరములను ఆసక్తితో అపేక్షించుడి; విశేషముగా మీరు ప్రవచనవరము అపేక్షించుడి." – 1 కొరింథీ 14:1

విశ్వాసి ఆత్మసంబంధమైన వరములన్నీ పొందాలి. అప్పుడు బలవంతులుగా ఉంటారు. సంపూర్ణమైన ఆశీర్వాదాలు ఆత్మవరాల్లో ఉన్నాయి. దేవుని అడిగి ఆ వరములన్నీ పొందాలి. వాటిని ఆసక్తితో ఆపేక్షించాలి. అడుగుడి మీకు ఇవ్వబడునని ప్రభువు చెప్పాడు. పొందేంతవరకు అడుగుతూనే ఉండాలి. ప్రవచనవరం అంటే కొందరికి తప్పుడు అపోహలు ఉన్నాయి. ఈరోజు నేను దానికొక గొడ్డలిపెట్టు పెట్టాలని దేవుని నామమున తెలియజేస్తున్నాను. ప్రవచనవరం అనగా భవిష్యత్తునుగూర్చిన మాటలని తప్పుగా అర్థం చేసికుంటారు. ప్రవచనవరం ఉన్నవారికియొద్దకు వెళ్లాలని అంటుంటారు. అబద్ధ ప్రవక్తలు ఈ లోకములోనికి బయలువెళ్లి యున్నారు గనుక జాగ్రత్తగా ఉండాలి. వారి సేవలు కేవలము డబ్బుకు పరిమితమై ఉంటాయి. సమస్యతో వారియొద్దకు వెళ్తే నీ చేతిలో ఉన్న డబ్బుపైనే వారి దృష్టి ఉంటుంది. కానీ నీ ఆత్మగురించి గాని, నీ బాధలగురించిగాని, నీ సమస్యలు పరిష్కరించాలని కాక, అన్నీ దొంగ ప్రవచనాలు చెబుతారు. అప్పుడు

కొన్ని కుటుంబాలు, సంఘాలు చిన్నా భిన్నమైపోవడము జరుగుతుంది.

ప్రవచనవరం పొందినవారు దేవుని మూలంగా దైవవాక్కులను ప్రజలకు ప్రకటిస్తారు. నేను పరిశుద్ధాత్మను పొందని రోజుల్లో నాకు వాక్య పరిచర్య రాదు. నేను బ్యాంక్‌లో యూనియన్ లీడర్‌గా, కమిటీ మెంబర్‌గా ఉండేదాన్ని. అక్కడ ఎన్నో మాటలు మాట్లాడి వాక్చక్తితో గెలిచేదానను. కాని ఆ వాక్చక్తి దేవుని వాక్యము అందించడానికి పనికిరాలేదు. నాకు తెలుగు భాష రాదు. కాని నేను దేవుని సన్నిధిలో నన్ను నేను తగ్గించుకొని 40 రోజులు ఉపవాసం ఉండి కనిపెట్టి ప్రార్థించినప్పుడు దేవుడు నన్ను ప్రవచనవరంతో నింపాడు. అప్పుడు దేవుని వాక్కులను ప్రజలకు అందించగలిగే శక్తి పొందాను. ప్రజలు ప్రార్థనకొరకు నా దగ్గర క్యూలో నిలబడినప్పుడు వారికొరకు దేవుడు నాకు బయల్పరచిన మాటలను ఎంతో ధైర్యంగా వారికి చెబుతాను. దేవుడు చెప్పని ఏ మాటను ఈ క్షణంవరకు నేను చెప్పలేదు. ఎందుకంటే నేను దేవునికి చాలా భయపడతాను. దేవుడు చెప్పని మాటలను అబద్ధ ప్రవక్తలు చెబుతారు. ఊహించి మాట్లాడుతారు. కేవలం డబ్బునాశించే ఇలా చేస్తారు. ఇలాంటి ప్రవచనాలకు విశ్వాసులు లొంగకూడదని హెచ్చరిస్తున్నాను. అలా చేస్తే చాలా నష్టాలు జరుగుతాయి. కష్టాలు ఎదుర్కొంటావు. దేవుని వాక్యాన్ని సరిగ్గా గ్రహించకుంటే బాధలకు గురవుతారు. ఒక సహోదరి బైబిల్ పట్టుకొని ఒక విశ్వాసురాలి ఇంటికి వెళ్లి, దేవుడు నాతో మాట్లాడుతున్నాడు. నాకు 5,000 రూపాయలు అవసరము ఉంది. నీవు ఇవ్వకపోతే నీ ఇంటికి శాపం వస్తుంది. అని చెప్పిందట. ఇది చాలా తప్పు. ఇవి జరగవు గనుక నీవు ఇలాంటి మాటలు నమ్మొద్దు. నీవు అలాంటి వారిని గుర్తుపట్టి మేము ఇలాంటి వాటికి లొంగము అని చెప్పాలి. వారికి ఆతిథ్యం ఇచ్చే అవసరం లేదు. అలాంటి వ్యర్థమైన మాటలకు నీవు విముఖత చూపాలి. దేవుని మాటలే నమ్మాలి. దేవుని వాక్యమును గ్రహించి దాని ప్రకారము నడుచుకోవాలి.

**"ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి."** - 2 పేతురు 1:20,21. దేవుడు చెప్పిన మాటలు ఊహనుండి పుట్టినవి కావు. ఆత్మనుండి పుట్టినటువంటివి. పాత నిబంధన, క్రొత్త నిబంధన గ్రంథములోని లేఖనములన్నీ ప్రవచనాత్మకమైనవి, దేవుని మూలంగా భక్తులు పలికినవి. పౌలు తిమోతికి వ్రాస్తూ నీవు ప్రవచించాలి, వాక్యము ప్రకటించాలి, ఖండించాలి, ఉపదేశించాలి, బుద్ధిచెప్పాలి, సరిదిద్దాలి అని చెబుతున్నాడు. ఆత్మపూర్ణులైనవారు రాజులను సహితము గద్దించే శక్తి కలిగి యుంటారు. పూర్వకాలం రాజులు ప్రవక్తలకు భయపడేవారు. అంతటి ఆత్మపూర్ణులు ఆత్మావేశంతో రాజులను ఖండించుటకు తెగించి దేవుని వాక్యము అందించారు. అలాంటి భక్తులు ఈనాడు కరవైపోయారు. డబ్బు ఇచ్చేవారికొక మాట, డబ్బులేనివారికి ఇంకోమాట చెబుతున్నారు. ఏది వారికి ఇష్టమైనదో, ప్రజలకేది అనుకూలమో ఆ మాటలు అందించడానికే కొందరు కాపరులు సిద్ధంగా ఉంటున్నారు. తెగించి ప్రాణాలు సహితం లెక్కబెట్టకుండా దేవుని మూలంగా పలికే ప్రవక్తలు కొదువైపోయారు. ప్రవచనవరం అంటే సోది చెప్పు ఆత్మ అసలే కాదు. చాలా మంది దొంగప్రవక్తలద్వారా నష్టపోవడమును సేవలో చూశాను. ఒకసారి బస్‌లో ప్రయాణిస్తున్నప్పుడు నా ప్రక్కన కూర్చున్న 26 సంవత్సరాల యౌవనస్థురాలు కుమిలి, కుమిలి ఏడుస్తోంది. ఏమైందంటే ప్రవక్త్రి అనే పేరుతో ఒకామె వచ్చి ప్రార్థించి భాషల్లో మాట్లాడి తల్లితో నీ భర్తకు గత 30 సంవత్సరాలుగా పరస్త్రీతో సంబంధము ఉందని దేవుడు నాకు చెబుతున్నాడు అని చెప్పిందట. ఎంతో సంతోషంగా 36 సంవత్సరాలు అన్యోన్యంగా కాపురం చేసిన వారి తల్లిదండ్రుల్లో చిచ్చుపెట్టింది. ఆమె అగ్ని రగిలించిపోయినప్పుడు ఆ భార్య తన భర్తను అనుమానించి వేధించినందున అతను గుండెపోటుతో చనిపోయాడు. భర్త చనిపోయాడని పక్షవాతంతో ఈమె మంచం పట్టింది. వారి సంతానమైన ఆరుగురు పిల్లలకు వివాహాలు కాక, కుటుంబాలు లేక అనాథలుగా మిగిలిపోయారు. ఇలా చేయడం దేవుని చిత్తము కాదు. ఆత్మదేవుడు ఎల్లప్పుడు తన బిడ్డలకు క్షేమాభివృద్ధి కలిగిస్తాడు. కాని కీడు చేయడు. గొడవ ఉంటే అది పరిశుద్ధాత్మద్వారా జరిగింది కాదని, దేవుడు అల్లరికి కర్తకాదని మీరు గమనించాలి. ప్రవక్త దేవుని వాక్కులు అందించాలి. పరిస్థితికి తగిన వాక్కులే మాట్లాడాలి. నీవు మాట్లాడినప్పుడు చెదరిన గుండెలు బాగుపడాలి, విడిపోయిన కుటుంబాలు కట్టబడాలి. అదే పరిశుద్ధాత్మ కార్యము.

## 140. "అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.'' - 1యోహాను 4:1

ఇది యేసు ప్రియశిష్యుడు, యేసు రొమ్మున ఆనుకొనిన యోహాను చెప్పిన వాక్యము. ఒక సేవకురాలు గుండెనిండా అసూయతో నా దగ్గరకి వచ్చి ప్రార్థిస్తూ, భాషల్లో మాట్లాడుతూ - ఇదిగో ఇది యెహోవా వాక్కు కొన్ని దినముల్లో ఈ సేవంతా కాలి భస్మమైపోతుంది అని చెప్పింది. దేవుడు నాకు వివేచనవరం ఇచ్చాడు. గనుక నేనామె ఉద్దేశమును గ్రహించి ప్రార్థనైన తర్వాత దేవుడు దహించు అగ్ని. మా సంఘ ప్రతి విశ్వాసిలో ఉన్న కల్మషాన్ని కాల్చివేసే అగ్నినే నమ్ముతాను. గాని సంఘాన్ని కాల్చివేసే అగ్నిలో నాకు నమ్మకము లేదు అని చెప్పినప్పుడు ఆమె ముఖము చిన్నబుచ్చుకొని వెళ్లిపోయింది. దేవుని అభిషేకము మీలో ఉంటే ఎవరూ వీటిని మీకు బోధించే అవసరము లేదు. అనేకమైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలుదేరి యున్నారు. కనుక ఆ ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించాలి. ఎలా అంటే మొదటిగా ప్రవచనమూలంగా మీకు అందింపబడిన మాట దేవునికి ఆధారంగా ఉందా? లేదా? అని పరీక్షించాలి. ఇది ముఖ్యమైన గుర్తు. పరలోకమునుండి దేవదూతలు దిగివచ్చి చెప్పినా దేవుని వాక్యానికి విరోధంగా ఉన్న ఏ మాటను నమ్మవద్దు. రెండవది, దేవుని వాక్కులు అందించేవారి జీవనశైలి ఏవిధంగా ఉందో గమనించాలి. కొందరు ప్రవచిస్తూ అబద్ధ ప్రవచనాలు చెబుతూ భక్తి నటిస్తూ వేషధారులవలె ఉంటారు. అలాంటివారి మాటలు వినొద్దు. మూడవదిగా వారిలో ఫలం ఉందో లేదో గమనించాలి. **"అబద్ధ ప్రవక్తలనుగూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు కాని లోపలవారు క్రూరమైన తోడేళ్లు. వారి ఫలములవలన మీరు వారిని తెలిసికొందురు. ముండ్లపొదలలో ద్రాక్షపండ్లనైనను, పల్లేరుచెట్లను అంజూరపు పండ్లనైనను కోయుదురా? ఆలాగుననే ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికిమాలిన చెట్టు కానిఫలములు ఫలించును. మంచి చెట్టు కానిఫలములు ఫలింపనేరదు, పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింపనేరదు. మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫలములవలన వారిని తెలిసికొందురు."** - మత్తయి 7:15-20

అబద్ధ ప్రవక్తలను వారి ఫలములద్వారా గుర్తించాలని ప్రభువు స్పష్టంగా చెబుతున్నాడు. ప్రభువా, ప్రభువా అని అబద్ధ ప్రవచనాలు చెప్పి భాషలో మాట్లాడినంత మాత్రాన పరలోక రాజ్యములో చేరలేరు. ప్రవచనములు చెప్పేవారు యేసుక్రీస్తును నమ్ముతున్నారా? అనే సత్యాన్ని గమనించాలి. క్రీస్తుకు విరోధమైన ఏ వాక్యము వినకూడదు. క్రీస్తు విరోధులుంటారు. క్రీస్తు లేడు, యెహోవాయే దేవుడు అని కొన్ని గుంపులవారు మిమ్మును వేధిస్తుంటారు. అలాంటివారికి మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వకూడదు.

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. అపర్ణ, రాంనగర్:** మాకు వివాహమైన 15 సంవత్సరాల వరకు పిల్లలు కలుగలేదు. మేము 25 మంది డాక్టర్స్‌ను కలిసి అనేక ట్రీట్‌మెంట్స్ తీసికొన్నాము. అలా చేయడంవలన నా ఒళ్లు అంతా వాపు వచ్చి రెండు మూడు సంవత్సరాలు మందులు ఆపేశాను. ఈ క్రమంలో మా అత్తమామలు అనారోగ్యానికి గురైతే మేము చూసుకున్నాము. మా మామగారికి క్యాన్సర్ వస్తే లక్షలు ఖర్చుచేసి చికిత్స చేయించాము. అయినా అతను బ్రతకలేదు. అతను చనిపోతే నా భర్త డిప్రెషన్‌కి గురయ్యాడు. ఆహారం తీసికోలేదు. ఉద్యోగానికి వెళ్లడం లేదు. చాలా సిగ్గుగా భావిస్తున్నాడు. నా తండ్రి ప్రాణం నా చేతిలో పోయిందని దుఃఖిస్తున్నారు. నేను అమ్మగారి దగ్గరికి తెచ్చి ప్రార్థన చేయించాను. అమ్మగారు వేకువజాము 3 గంటలకు లేచి మోకరించి ప్రార్థించమని చెప్పారు. నేను అలాగే చేశాను. దేవుడు కృపచూపాడు. విడుదల ఇచ్చాడు. ఈ క్రమంలో 2015వ సంవత్సరంలో యు.పి.ఎఫ్.లో 40 రోజుల సిలువధ్యానములు ఆరంభమయ్యాయి. నేను చాలా నిష్టగా ప్రొద్దున లేచి తలస్నానం చేసికొని సిలువధ్యానాలకు హాజరయ్యాను. 2015 సిలువధ్యానాలు 3వ రోజున అమ్మగారు 'మీ మనస్సులో ఏదైనా కోరుకుంటే దేవుడు దానిని తీరుస్తాడు' అని చెబితే - దేవా, ఒక బిడ్డ నిచ్చి నా తల ఎత్తు అని ప్రార్థించుకున్నాను. మందిరము వెలుపల కుర్చీలో కూర్చున్నాను. రాత్రి 3 గంటలకు లేచినందున కొంచెం నిద్రవచ్చినట్లైంది. అప్పుడు ఒక కల. కలలో ఆకాశమునుండి ఒక చెయ్యి వచ్చి బిడ్డను ఇస్తుంది. ఆ దర్శనం నెరవేరుతుందని నమ్మాను. 2016లో అమ్మగారు సంతానం లేనివారికొరకు, వివాహంకానివారి కొరకు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికొరకు ప్రార్థన గోపురంలో ప్రార్థించుకునే ఏర్పాటు చేసినప్పుడు నేను సంతానంకొరకు ప్రార్థించాను. ఆ సమయంలో వచ్చినవారందరికొరకు అమ్మగారు ప్రార్థిస్తూ ఈమె గర్భాన్ని నింపు, చంకలో పిల్లల్ని దయచేయి అని ప్రార్థించారు. 2016లో సిలువధ్యానములు అయిపోయాక హాస్పిటల్‌కు వెళ్తే డాక్టర్లు పరీక్షించి నీవు గర్భిణీవి. చాలా బలహీనంగా ఉన్నావు 2వ నెలలో రావాలన్నారు. 2వ నెల ఆరంభంలో వెళ్తే గర్భంలో కవలపిల్లలు ఉన్నారు. ఒక బేబి హార్ట్‌బీట్ బాగోలేదు. చాలా బలహీనంగా ఉంది అన్నారు. తర్వాత నాకు తీవ్రంగా రక్తస్రావమైంది. 10 రోజులు అలా బాధపడ్డాను. బాధతగ్గాక హాస్పిటల్‌కు వెళ్తే స్కానింగ్ తీసి లోపలున్న భాగాలు తీసేశారు. నేను ఇక నా గర్భంలో ఏమీలేదని బాధపడుతున్నప్పుడు స్కానింగ్‌లో ఒక బేబి ఉందని సిస్టమ్ నావైపు త్రిప్పి బేబి తల, కాళ్లు, చేతులు చూపించారు. తర్వాత నెలల్లో నాకు అసలు కదలికలు తెలియడం లేదు. అమ్మగారి దగ్గరకు వచ్చి 'అమ్మా, ఏమీ కదలికలు తెలియడము లేదు.' అంటే అమ్మగారు గద్దించి' ఎందుకు భయపడుతున్నావు, దేవునిపై విశ్వాసము ఉంచు' అని చెప్పి కడుపుపై చెయ్యిపెట్టి ప్రార్థించి నీళ్లు ఇచ్చారు. నా కళ్లు తుడిచి పాత క్యాలెండర్‌లో ఉన్న పిల్లల ఫోటోలు కత్తిరించి బెడ్‌రూంలో అతికించి ప్రార్థించు అని చెప్పారు. నేను వెళ్లి క్యాలెండర్స్‌లోని పిల్లల ఫోటోలతో బెడ్‌రూం గోడలంతా నింపాను. తర్వాత బేబి కదలికలు ప్రారంభమయ్యాయి. చెకప్‌కు వెళ్లినప్పుడు బేబి చాలా బలహీనంగా ఉంది. ఏమీ తినడములేదా? ఇలాగైతే ఎదుగుదలలేని బిడ్డ పుడుతుందన్నారు. ఒక రోజు 2 గంటల సమయంలో విపరీతమైన వాంతులు అవుతున్నాయి. మరియు బాత్‌రూంలో నేను చాలా భయంకరంగా పడిపోయాను. యు.పి.ఎఫ్.కి ఫోన్‌చేస్తే వారు ఏమీకాదు, దేవుడు గొప్పకార్యం చేస్తాడు అని చెప్పి ప్రార్థించారు. దేవుడు గొప్పకార్యం చేశాడు. అప్పటి నుండి 8 నెలల వరకు నాకు బ్రీడింగ్ అవుతూనే ఉంది. పూర్తిగా బెడ్‌రెస్ట్ చెప్పారు. తిని పడుకోవాలి అంతే. బేబి ఎదుగుదల సరిగ్గా ఉండదేమో, అసాధారణమైన శిశువుగా ఉంటుందేమో అని భయపడ్డాను. దేవుని వాగ్దానాలు ఎత్తిపట్టి ప్రార్థించాను. బేబి బరువు లేదు. 25 గ్రాములు కూడా లేదన్నారు. నేను బాగా ఏడిస్తే అమ్మగారు కలలలో మా ఇంటికి వచ్చి ఆ! అను అని ముద్ద తినిపించారు. నాకు ఆకలి ఉండేది కాదు; ఎప్పుడూ పడుకొనే ఉండేదాన్ని. ఐదు నెలలప్పుడు అమ్మగారు కలలో అన్నం తినిపించాక ఆకలే ఆకలి. అర్ధరాత్రి లేచి తిన్నాను. తెల్లారకముందే తిన్నాను, సాయంత్రం తిన్నాను. నాకు డిసెంబర్ 23 డెలివరీ తేదీ ఇచ్చారు. కాని బేబి చాలా బరువు అయిందని నవంబర్‌లోనే డెలివరీ చేశారు. ఏమి తిన్నావమ్మా బేబి ఇంత బరువు పెరిగింది. తేదీ వరకు వీలుకాదు, బ్రీథింగ్ ప్రాబ్లమ్ (శ్వాస సమస్య) వస్తుంది. లోపల బేబి చూడు ఎలా ఉందో అన్నారు. దేవుని కృప, అమ్మగారి ప్రార్థన వలన 3.6 కిలోల బరువుతో ఆరోగ్యకరమైన అందమైన పాప జన్మించింది. నేను ఎప్పుడు మదర్ అండ్ డాటర్ ఫెలోషిప్ (తల్లుల సహవాసం)కు వచ్చి దేవుడు తప్పక కార్యం జరిగిస్తాడని విశ్వసించేదానిని. అయితే పాపకు కొంచెం జాండీస్ (కామెర్లు) ఉన్నాయన్నారు. అమ్మగారు, సంఘము ప్రార్థించారు. దేవుడు బాగు చేశాడు. 15 సంవత్సరాల తర్వాత దేవుడు నన్ను దర్శించి నా అవమానము తీర్చి శ్రేష్ఠమైన మరియు సంపూర్ణమైన బహుమానము ఇచ్చాడు. దేవుని నామమునకే మహిమ కలుగును గాక. నాకొరకు అనేకమార్లు ఎంతో భారంతో ప్రార్థించిన అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**2. కృష్ణవేణి, చిక్కడపల్లి**: మా తోడికోడలు అనారోగ్యంతో ఒంగోలులోని రిమ్స్‌లో చేరింది. సాయంత్రానికి చాలా సీరియస్ అయితే విజయవాడలోని పెద్ద హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. అక్కడ 3 రోజులు ట్రీట్‌మెంట్ చేశాక, మీరు ఆమెను తీసికెళ్లండి. అమె బాగు కావడం కష్టం, వ్యాధి ఏమిటో తెలియడం లేదు అన్నారు. నేను ఆమెకొరకు మీరే చివరివరకు ప్రయత్నం చేయండని బలవంతం చేశాను. వారు అలా కాదు, మీరే ఒక డాక్టర్‌ను ఆంబులెన్స్‌లో పెట్టుకొని హైదరాబాద్‌కు తీసుకువెళ్ళండని సలహా ఇచ్చి తప్పుకున్నారు. నేను యు.పి.ఎఫ్.కి ఫోన్‌చేసి ప్రార్థన చేయించుకొన్నాను. అమ్మగారికి ప్రార్థన విన్నపము ఇవ్వమని చెప్పాను. వారు ప్రార్థించారు. గ్లోబల్ హాస్పిటల్‌లో 3 రోజులు ఐసీయూలో ఉంచారు. బంధువులు ఆమెను నీ చేతిలో పెడుతున్నాము నీ ఇష్టము అని అన్నారు. అన్యజనాంగము మధ్య దేవుని నామము అవమానపరచబడకుండా దేవుడు ఆమెను స్వస్థపరచాలని ప్రార్థించాను. దేవుని మహాకృపవలన ఆమె స్వస్థపరచబడి చక్కగా బయటకు వచ్చింది. ఆమెను ముట్టి లేవనెత్తిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు. యు.పి.ఎఫ్. అన్ని విభాగాల్లో చేస్తున్న ప్రార్థనలవలన అందరము అనేక మేళ్లు పొందుచున్నాము.

**3. జి. కెజియా, రాంగనర్:** నేను క్రమంగా యు.పి.ఎఫ్. ఆదివారం ఉదయకాల ఆరాధనలకు వస్తాను. యు.పి.ఎఫ్. ద్వారా నేను ఆత్మీయముగా ఎంతో బలపడ్డాను. 40 రోజుల సిలువధ్యానముల ద్వారాకూడా ఎంతగానో ఆశీర్వదించబడ్డాను. 17.4.2017న ఉదయకాల ఆరాధనకు హాజరై వాగ్దానము తీసికొని వెళ్లాను. ఆ వాగ్దానము "మీరందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా నుండుడి" - కీర్తనలు 31:24. తర్వాత నేను నా తమ్ముడు మా అంకుల్‌ను కలవడానికి మారేడుపల్లిలోని అతని ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు సికింద్రాబాద్‌లోని అపోల్లో హాస్పిటల్ ఎదురుగా నాకు యాక్సిడెంట్ అయ్యింది. మేము ద్విచక్ర వాహనంమీద వస్తున్నాము. ప్రమాదవశాత్తు నేను ఒక బంతిలాగా ఎగిరి రోడ్డుపైన పడిపోయాను. ఉదయం వేళలు గనుక చాలా జనసంద్రంగా ఉంది. మా వెనక రెండు ఆర్.టి.సి. బస్సులు ఉన్నాయి. ఒక వ్యక్తి పెద్ద కేక వేసి అన్నింటిని ఆపేశాడు. మీకేమీకాదు అని చెప్పి నన్ను ఆటోలో ఎక్కించాడు. అప్పుడు నేను ఉదయం వచ్చిన వాగ్దానాన్ని మననం చేసికుంటున్నాను. క్యాజువాలిటీలో చేర్చారు కాని ట్రీట్‌మెంట్ ఆరంభించలేదు. ఎందుకంటే మొదట మీరు డబ్బులు చెల్లించాలన్నారు. ఎంత? అంటే 30 నుండి 50వేల రూపాయలు అన్నారు. మా తమ్ముడు వాళ్ల బిజినెస్ ఫ్రెండ్‌కి ఫోన్‌చేసి డబ్బు తెమ్మన్నాడు. డబ్బు వచ్చేవరకు నన్ను అలాగే ఉంచారు. గంట తర్వాత డబ్బు వచ్చింది అనగానే డాక్టర్లు ట్రీట్‌మెంట్ ఆరంభిస్తామన్నారు. డబ్బు కోసం వేచి ఉన్న సమయంలో యేసయ్యా నీవే సహాయము చేయి అని గట్టిగా అరుస్తున్నాను. డాక్టర్ నాకు మత్తుమందు ఇవ్వరా, నేను ఈ నొప్పి భరించలేకపోతున్నానని అన్నాను.

ఒక డాక్టర్ నేను నీకు సహాయం చేస్తానని, నీకు ఏమీకాదని, నీవు ఈ హాస్పిటల్‌నుండి వెళ్లిపోవాలని అన్నాడు. ఆ సమయంలో ఎవరో సి.సి. స్రాఫ్ హాస్పిటల్ కాచిగూడ అన్నట్టు రెండుసార్లు వినబడింది. డాక్టర్స్ ఇంజక్షన్స్ ఇచ్చి వ్రాతపూర్వకమైన సర్టిఫికేట్ వ్రాసి ఇచ్చారు. ఆ స్వరానికి లోబడి సి.సి. స్రాఫ్‌కు వెళ్లాము. అక్కడ వెంటనే ట్రీట్‌మెంట్ ఆరంభించి కట్లు వేశారు. అక్కడ ఒక యు.పి.ఎఫ్. వాలంటీర్‌వలన డాక్టర్ మంచి సలహాలు ఇచ్చారు. బాగా చూశారు. నేను ఒక్క రోజుకూడా ఇన్‌పేషెంట్‌గా అడ్మిట్ కాలేదు. డాక్టర్ల సూచనలు తీసికొని వచ్చేశాను. దేవుడు అడుగడుగున నాకు సహాయము చేశాడు. "మరణం తప్పించుట ప్రభువైన యెహోవా వశము" అన్న వాక్యం నాపట్ల నెరవేర్చబడింది. దేవునికి స్తోత్రము. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**4. విజయలక్ష్మి:** నేను 19.02.2018 నుండి 30.03.2018 వరకు జరిగిన 40 రోజుల సిలువధ్యానాల్లో పాల్గొని బలపడ్డాను. 19.02.2018 న ఇంట్లో గ్యాస్ అయిపోతే సనత్‌నగర్‌వెళ్లి చిన్న సిలిండర్ తీసికొని బస్‌లో వస్తుండగా సడన్ బ్రేక్‌వలన వెళ్లి ఇంజన్‌మీద బోర్లా పడిపోయాను. చాలా దెబ్బలు తగిలినవి. ఒక రోజంతా లేవలేకపోయాను. 20.02.2018న గాంధీ హాస్పిటల్‌కి వెళ్తే ఏమైందో అని అన్ని పరీక్షలు చేశారు. ఎక్స్‌రే, స్కాన్, ఇతర పరీక్షలన్నీ చేశారు. దేవుని కృపనుబట్టి రిపోర్ట్స్ అన్నీ నార్మల్ వచ్చాయి. దేవుడు నాకు ఏమీ కాకుండా కాపాడాడు. 20.02.2018 బుధవారం తిరిగి సంఘము ఎదుట సాక్షిగా నిలబెట్టాడు. దేవునికి స్తోత్రము. అమ్మగారికి వందనములు.

**5. ఆరోగ్యదాస్:** హెచ్.ఐ.ఎం. సంస్థ వలన నాకు గవర్నమెంట్ ఉద్యోగము పోయింది.గత 6 సంవత్సరాలుగా కోర్టుచుట్టూ తిరిగాను. కాని ఏ లాభం లేకుండా పోయింది. ప్రతి చోట ప్రార్థన విన్నపము ఇచ్చాను. యు.పి.ఎఫ్. ఆలయంలో ప్రార్థన విన్నపము తెలియజేశాను. వారు నాకొరకు భారంగా ప్రార్థించారు. దేవుని కృపనుబట్టి యు.పి.ఎఫ్. ప్రార్థనలవలన అధికారులు నన్ను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవడం జరిగింది. దేవుడు చేసిన ఈ మహా కార్యమునకై దేవునికి నా కృతజ్ఞతాస్తుతులు. ప్రార్థించిన అమ్మగారికి, యు.పి.ఎఫ్. సంఘానికి నా వందనములు.

**6. జాన్‌వెస్లీ, విజయవాడ:** నేను 2007వ సంవత్సరంలో యు.పి.ఎఫ్.కి వచ్చాను. అప్పటినుండి దేవుడు నన్ను ఎంతగానో ఆశీర్వదించాడు. 2011 వరకు యు.పి.ఎఫ్.లో కొనసాగే కృప దేవుడు నాకు అనుగ్రహించాడు. 2012లో నాకు వివాహము జరిగింది. అప్పటినుండి మా స్వస్థలమైన విజయవాడలో ఉంటూ సంవత్సరంలో అప్పుడప్పుడు యు.పి.ఎఫ్.కి వస్తున్నాను. ఆ తర్వాత దేవుని కృపనుబట్టి తమిళనాడులో నీట్ కోచింగ్ ఇవ్వడానికి సామర్థ్యము అనుగ్రహించాడు. మంచి జీతం వస్తుంది. దేవుని కృపను బట్టి నా భార్య కూడా దేవుని తెలిసికొన్నది. పిల్లలకొరకు ఆలోచిస్తుండగా ఒకటిన్నర సంవత్సరం గడిచిపోయింది. ఒకరోజు సి.బి.సి. సికింద్రాబాద్‌లో అమ్మగారు ఏర్పాటు చేసిన సంపూర్ణరాత్రి ప్రార్థనకు వచ్చాము. దేవుడు మమ్మును ఆశీర్వదించి చక్కని ఆరోగ్యకరమైన కుమార్తె (కీర్తన)ను అనుగ్రహించాడు. ఆయన నామంలో ఎంతో ఆశీర్వదింపబడి నీట్ కోచింగ్ చెప్పుకుంటున్నాను. అమ్మగారు 'నీకు ఈ స్కిల్స్ ఎలాగు వచ్చాయి. ఇంతకు ముందు లేదు కదా!' అంటే దేవుడు ఇచ్చాడు. దేవుని మహిమ పరచుటకు కుటుంబముగా వచ్చానని చెప్పాను. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. ప్రార్థించి వాక్యంతో బలపరచిన అమ్మగారికి నా వందనములు.

**7. యు. హేమలత, నారాయణగూడ:** నేను 2018 ఏప్రిల్ చివరి వారమునుండి రెండు వారములు చికెన్‌పాక్స్‌తో బాధపడ్డాను. ఎంతో వేదన అనుభవించాను. ఆత్మీయతల్లి, సంఘము నాకొరకు ప్రార్థించినందున దేవుడు నన్ను ముట్టి సంపూర్ణమైన స్వస్థత అనుగ్రహించాడు. దేవుని కృపనుబట్టి 6.5.2018 ఆదివారం ఆరాధనలో పాల్గొని సాక్ష్యమిస్తున్నాను. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. నాకొరకు ప్రార్థించిన అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**8. సత్య:** మా తల్లికి సెప్టెంబర్ 2017లో అపెండిసైటిస్ నొప్పి వచ్చింది. మొదటి డయాగ్నోసిస్‌లో డాక్టర్స్ అపెండిసైటిస్ అని చెప్పారు. మేము అక్కడ హాస్పిటల్‌లో చేర్చాము. రెండవ డయాగ్నోసిస్‌లో కొన్ని రోజులు పరిశీలన (అబ్జర్వేషన్)లో పెట్టాలని అన్నారు. శనివారం హాస్పిటల్‌లో చేరితే వారు బుధవారం ఆపరేషన్ చేస్తామన్నారు. నేను యు.పి.ఎఫ్.కి వచ్చి ప్రార్థన చేసికున్నాను. యు.పి.ఎఫ్. పాస్టర్‌కి చెప్పాను. వారు ప్రార్థించి స్వస్థపరచు యెహోవా అనే నామము వ్రాయమన్నారు. నేను వ్రాయడం ఆరంభించాను. నాల్గవరోజున 80సార్లు "స్వస్థపరచు యెహోవా" అని వ్రాసేసరికి డాక్టర్స్ మేము సర్జరీ చేయము ఇది మెడికల్ మానేజ్‌మెంట్ క్రిందికి వస్తుంది. మేము సర్జరీ చేయము, మందులతో తగ్గిపోతుందని చెప్పారు. నేను ఏమని ప్రార్థించానంటే.. మా తల్లి హాస్పిటల్‌లో పనిచేస్తుంటుంది. అక్కడ పని ఎక్కువగా ఉంటుంది. ఈ వయస్సులో ఆమెకు సర్జరీ అయితే ఆమె ఎలా పని చేసుకుంటుంది? అని భయపడి ప్రార్థించాను. కాని దేవుడు మా ప్రార్థన విని సర్జరీ అవసరంలేకుండా కేవలం మందులద్వారా ఆమెకి నొప్పి తగ్గించాడు. మూడవ డయాగ్నోసిస్‌లోకూడా నార్మల్ రిపోర్ట్ వచ్చింది.

మరియు మా తల్లి హాస్పిటల్‌లో పనిచేస్తారు. మార్చి 2018 చివరిలో తనకి అక్కడ వాళ్ల హెచ్.ఒ.డి. (యజమాని) నుండి భయంకరమైన వత్తిడి వచ్చింది. తను పనిచేసే చోటనుండి వేరే చోటికి బదిలీ చేస్తానని హెచ్చరిక ఇచ్చింది. మా తల్లి వేరే స్థలానికి బదిలీచేస్తే పనిచేయలేదు. అక్కడ ఆమె ఉండలేదు. నేను యు.పి.ఎఫ్.కి వచ్చి ప్రార్థించాను. నా తల్లిని ఎక్కువగా ఎవరు క్రుంగజేస్తున్నారో ఆమెను మార్చుమని ప్రార్థించా. ఆమె 1.4.18 నుండి మా తల్లిని బదిలీచేస్తానని చెప్పింది. అప్పటివరకు నేను యు.పి.ఎఫ్.కి వచ్చి ప్రార్థించి, యు.పి.ఎఫ్.పాస్టర్‌కి చెప్పారు. పాస్టర్ నాలుగు నామాలు వ్రాయమంటే ఒక్కోనామం 100సార్లు వ్రాశాను. దేవుడు అద్భుతము చేశాడు. కఠినురాలైన ఆమె మనస్సు మార్చి ఆమె అన్నమాటలను కొట్టివేశాడు. ఆమే నా తల్లితో 'నిన్ను ఎక్కడకు మార్చను; నీవు ఇక్కడే పనిచేసికో' అని చెప్పిందట. ఇది గొప్ప అద్భుతము. దేవుని నామమునకే మహిమ కలుగును గాక. అమ్మగారికి, యు.పి.ఎఫ్. సంఘానికి నా వందనములు.

**9. స్వప్న :** నాకు 2008 జూన్‌లో వివాహము జరిగింది. ఆ నెల నుండే నేను తీవ్రమైన రక్తస్రావంతో, మెన్స్యుస్ట్రల్, గైనిక్ సమస్యలతో బాధపడ్డాను. ఎప్పుడైనా పీరియడ్స్ ఆలస్యమైతే నేను అది కేవలం పీరియడ్స్ డిలే అనుకున్నాను. కాని తర్వాత డాక్టర్స్‌ను సంప్రదిస్తే ఆమె సిస్ట్ (కణతులు), హార్మోనల్ ఇంబాలెన్స్ (హార్మోన్ల అసమతుల్యత) వలన అవుతుందని చెప్పింది. 2008 నుండి 2014వ సంవత్సరమువరకు నేను తీవ్రమైన రక్తస్రావంతో బాధపడ్డాను. నేను ఎప్పుడైనా గర్భము దాల్చితే 3వ నెలలో గర్భస్రావం అయ్యేది. మూత్రపరీక్ష, రక్తపరీక్షల్లో గర్భనిర్ధారణ జరిగేది కాదు. గర్భస్రావం అయినప్పుడు ఆ రక్తం బయాప్సీ చేసినప్పుడే నేను గర్భం దాల్చానని నిర్ధారణ అయ్యేది. చివరికి డాక్టర్‌ని కలిసినప్పుడు నాకు 'ఎడినోమయోసిస్' అని వ్యాధి నిర్ధారణ అయ్యింది. అది ఒక రకమైన ఫైబ్రాయిడ్ (గడ్డ). దానికి ఏవిధమైన ఆకారం ఉండదు. దానికి సర్జరీ చేయాలి. దానికి పరిష్కారం నా గర్భసంచి తీసేయాలి. నా ప్రక్కనున్న స్నేహితులు, బంధువులు ఇరుగుపొరుగువారు నన్ను నీవు ఎప్పుడు గర్భం దాలుస్తావు? అని అనేవారు. నేను కేవలం ప్రార్థించేదాన్ని. నా తల్లిదండ్రులు, సహోదరిలు అత్తమామలు ప్రోత్సహించే వారు. నీవు ప్రార్థించుకో నీతో దేవుడున్నాడని చెప్పేవారు. ఒక రోజు మాతో పాటు వివాహమైనవారు వారు గర్భము దాల్చారు. ఆ విషయంలో ఒక రోజు గెట్‌టుగెదర్ (అందరు ఒక చోట కూడినప్పుడు) అందరు నీకు ఎప్పుడు అని అడుగుతున్నారు. నేను వారికెవ్వరికి జవాబు ఇవ్వలేకపోయాను. నేను ఇంటికి వచ్చి ప్రార్థించాను. నేను ఏమైనా తప్పులు చేస్తే క్షమించు అని రాత్రంతా కీర్తన 51 చదువుతున్నాను. నీవు నాతో మాట్లాడు అని రాత్రంతా ప్రార్థించాను. ఓ స్వరం వినబడింది. (నీవు) ఎందుకు కీర్తన 51 చదువుతున్నావు. యెషయా 51 చదువు అని ఆ స్వరం చాలా స్పష్టంగా ఉంది. అందులో **"మీ తండ్రియైన అబ్రాహాము సంగతి ఆలోచించుడి మిమ్మును కనిన శారాను ఆలోచించుడి అతడు ఒంటరియై యుండగా నేను అతని పిలిచితిని అతనిని ఆశీర్వదించి**

**అతనిని పెక్కుమంది యగునట్లు చేసితిని."** - యెషయా 51:2 ఉంది. ఆ రోజునుండి ఆ వాగ్దానము పట్టుకొని నేను ప్రార్థిస్తున్నాను. కాని కొన్ని సమయాల్లో నా తీవ్రమైన రక్తస్రావం వలన నా విశ్వాసాన్ని విడిచిపెట్టాను. రక్తస్రావమప్పుడు ఆ నొప్పి ఎలా ఉండేదంటే కాన్పు నొప్పులకన్నా ఎక్కువగా ఉండేది. అలాగే ఆ నొప్పిలో మాత్రలు, ఇంజెక్షన్స్ వేసికున్నా నొప్పి తగ్గేది కాదు. నేరుగా నరానికి ఇంజక్షన్ ఇచ్చినా నా నొప్పి తగ్గేది కాదు. ఓ స్వరం.. ఎందుకు నీకు ఇంత బాధ మీ ఇంటి ప్రక్కనే రైలు పట్టాలు ఉన్నాయి, వెళ్లి చనిపో అని చెబుతుండేది. నేను నిద్రలోనే లేచి గేట్ తీసి అలా చేద్దామనుకున్నాను. ఆ గేట్ సౌండ్‌కు నాకు మెలకువ కలిగి నేను చేస్తున్న పని ఏంటి? అని ప్రశ్నించుకున్నాను. ఆ మరుసటి రోజు నా స్నేహితురాలు యు.పి.ఎఫ్. చివరి బుధవారం నిర్వహించు సంపూర్ణ రాత్రి ప్రార్థనకు ఆహ్వానించింది. నేను మందిరములో కూర్చొని ఉన్నాను. ఎందుకు వచ్చానో తెలియదు. స్నేహితురాలు చెప్పింది వచ్చాను అంతే. అయితే ఆ రోజు పాడిన "నీ నీడలో నున్న దాచుము" అనే పాటలో ఈ పూలమొక్కగా ఈ కాంతి కిరణంలా మళ్లీ నేను నీలో వికసిస్తాను అనే మాటలు విన్నాను. నేను చనిపోవాలనుకున్నాను గాని ఇంటికి వెళ్లి ఆ పాట వింటూ ఉంటే నేను వెళ్లి చనిపోవాల్సిన అవసరం లేదు, దేవుడు నాతో ఉన్నాడు అనే నమ్మిక కలిగింది. అలాగే ప్రార్థిస్తున్నాము. మేము అనుకోలేదు ఇల్లు కట్టుకుంటామని. దేవుని కృపవలన స్వంత గృహం పొందాము. కాని నేను చాలా ఒంటరిగా ఫీల్ అవుతున్నాను. ఇంటో నేను, నా భర్త మాత్రమే ఉంటాము. ఎవ్వరు లేరు. ఎందుకు దేవా ఈ ఇల్లు అనుకుంటున్న సమయంలో ఇంటిముందు చూస్తే ఒక కోడిపెట్ట ఇలా వెళ్తుండేది. ఆ కోడిపెట్ట వెనుక 14 కోడి పిల్లలు వెళ్తున్నాయి. ఆరే కోడికే ఇన్ని కోడిపిల్లలున్నాయి. నాకు ఒక పాపను కూడా ఇవ్వలేవా అని నేను ఏడుస్తున్నాను. ప్రార్థిస్తున్నాను. ఆ రోజు ఒకటే తలపోసుకున్నాను. దేవా, నీవు నన్ను నా తల్లికి బహుమానంగా ఇచ్చావు. **"కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే."** - కీర్తనలు 127:3 నీవు సంపూర్ణమైన బహుమానము ఇచ్చువాడవు. నాకు ఎందుకు ఇవ్వవు అని ప్రార్థించా. అదే రోజు 28.6.2013 పెగ్నెన్సీ టెస్ట్‌కు వెళ్తే దేవుని కృపవలన నేను గర్భము దాల్చాను. ఇప్పుడు నేనొక బిడ్డను కలిగియున్నాను. అసలు నమ్మకము లేదు. దేవుని నామములు పుస్తకం పట్టుకొని చదువుతూ వెళ్తున్నాను. మేము ముందు వారాసిగూడలో ఉండేవాళ్లము. ఇల్లు కట్టుకున్నాక ఫిర్జాదిగూడలో ఉంటున్నాము. మేము కారులో వెళ్తుండగా వ్యతిరేక దిశలో ఓ కారు వస్తుంది. అందులో తెల్లటిచీరలో దేవతవలె కనబడ్డారు. అయితే అమ్మగారు ఫిర్జాదిగూడ దాటాక ఉండే బాప్టిస్ట్ చర్చ్‌లో వాక్యం చెప్పడానికి వెళ్లారని మరుసటిరోజు నిర్ధారించుకున్నాము. మేము పెగ్నెన్సీ టెస్ట్‌కు వెళ్ళునప్పుడు దేవదూతవలె ఎదురుపడ్డారు. నేను దేవుని నామములు చదువుతాను. యూట్యూబ్‌లో ఉదయం 8 గంటలకు శుభవార్త టి.వి. ఛానెల్‌లో అమ్మగారి వర్తమానములు వీక్షిస్తాను. ఆమె మనకందరికి ఓ ప్రేరణ, మాదిరి. కొన్నిసార్లు నేను ఎప్పుడైతే తగ్గించుకోలేని సందర్భాల్లో ఉన్నానో అప్పుడు అమ్మగారి వాక్యాలు వింటే భార్య అంటే ఏమిటి? ఆమె ఎలా ప్రవర్తించాలి? ఇవన్నీ తెలిసికుంటాను. దేవునికే మహిమ కలుగును గాక. అమ్మగారి ప్రార్థనలవలన నా నమ్మికద్వారా దేవుడు నాకొక బిడ్డ నిచ్చాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**10. కీర్తి:** నేను 2006వ సంవత్సరములో ఎంతో దుఃఖము బాధతో యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చాను. అమ్మగారు ప్రార్థించి దేవుని వెయ్యి నామములు, దేవుని వెయ్యి వాగ్దానముల పుస్తకములు ఇచ్చి దేవుడు తప్పక నీ జీవితంలో కార్యం చేస్తాడని చెప్పారు. నేను శుక్రవారము, ఆదివారము క్రమంగా మందిరానికి వస్తూ నేనూ తప్పక దేవుని నామములు వ్రాయాలని **"మనకు జయము అనుగ్రహించుచున్న దేవుడు"** అనే నామము వ్రాశాను. ఎందుకంటే నా జీవితంలో జయంలేదు దేవుడే నాకు జయం ఇవ్వాలని ప్రార్థించాను. అమ్మగారు **"మీ మీద మనుష్యులను పశువులను విస్తరింప జేసెదను, అవి విస్తరించి అభివృద్ధి నొందును, పూర్వమున్నట్టు మిమ్మును నివాసస్థలముగా చేసి, మునుపటికంటె అధికమైన మేలు మీకు కలుగజేసెదను, అప్పుడు నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొందురు."** - యెహె. 36:11 అనే వాగ్దానము ఇచ్చారు. ఇందులో ఒకమాట అయినా నాలో నెరవేరుతుందా? నా దారికి అంతము మాత్రమే ఉంది అని అమ్మగారి దగ్గర ఏడిస్తే అమ్మగారు మనదారి అలానే కనబడుతుంది గాని ముందుకెళ్తే మలుపు ఉంటుంది. నీ దారి అంతంకాదు, అదొక మలుపు, నీవు ఏడ్వవద్దు దేవుడు నీ జీవితంలో కార్యం చేస్తాడని చెప్పి ప్రార్థించారు. దేవుడు నా చదువు, ఉద్యోగం విషయంలో గొప్పకార్యం చేశాడు. అలాగే 2011వ సంవత్సరములో వివాహ విషయంలో ప్రార్థిస్తే కృపచూపాడు. 2011వ సంవత్సరంలో మా వివాహము జరిగింది. దేవుడు స్వంత గృహం, కారు ఇచ్చాడు. కాని పిల్లలు లేరు. ఎన్నో హాస్పిటల్స్ తిరిగాము. డాక్టర్స్‌కి చూపిస్తే యూట్రస్ చాలా చిన్నగా ఉందన్నారు. అమ్మగారి ఒళ్లో నా తలపెట్టి చాలా ఏడ్చాను. అమ్మగారు బాగా ప్రార్థించారు. దేవుడు తప్పక కార్యం చేస్తాడు అని చెప్పారు. నేను **గర్భము తెరచువాడు, అడుగు వాటికంటే ఊహించువాటికంటే అధికముగా చేయువాడు** అనే నామములు 1000 సార్లు వ్రాశాను. నేను దేవుని కృపను బట్టి జూన్ 2017లో గర్భము దాల్చాను. డాక్టర్లు నీ యూట్రాస్‌కి రంధ్రాలు ఉన్నాయి చాలా కష్టం అన్నారు. అప్పుడు చాలా కాంప్లికేషన్ అయ్యింది. అమ్మగారు ఎప్పుడు నా కోసం ప్రార్థించి నీకు ఏమీ కాదు, దేవుడు ఇచ్చిన బహుమానము మంచిగానే ఉంటుందని చెప్పేవారు. తరువాత 5వ నెలలో టిపా స్కాన్ చేసి నీ యూట్రస్ తెరచుకుంది నీకు 9 నెలల వరకు గర్భము నిలవదు, నీకు కవల పిల్లలు ఉన్నారు ముందే బయటకు వచ్చేస్తారు. దీనికి ట్రీట్‌మెంట్ ఏమీ లేదు అని సీనియర్ గైనకాలజిస్ట్ దగ్గరకు పంపారు. వారు యూట్రస్ చినిగిపోయే అవకాశం ఉందని కుట్లు వేశారు. కాని కుట్లు పగిలి బేబి బయటకు రావచ్చు, వాటర్ బయటకు రావచ్చు కనీసం ఇంకా 4 వారాలు ఆగినా చాలు అని చెప్పారు. అప్పుడు అమ్మగారు - నీవు కంగారు పడొద్దు, దేవుడు ఇచ్చే బహుమానము సంపూర్ణముగా ఉంటుందన్నారు. దేవుని కృపను బట్టి (28 వారాలు) 7వ నెల చివరి వరకు బేబి ఆగింది. 8వ నెల వచ్చాక ఆపరేషన్ చేశారు. ఇద్దరు బేబిలు 1.5 కిలోల బరువుతో సంపూర్ణ ఆరోగ్యంతో, అన్ని అవయవాలతో పుట్టారు. 7వ నెలలో పుడితే ఒక బేబి బాగుంటుంది. ఒక బేబి బాగుండదు అని అన్నారు. కాని బిడ్డలు పుట్టిన 15 రోజుల ఎన్.ఐ.సి.లో ఉంచారు. దేవుని దయ వలన బిడ్డలు ఇద్దరు మంచి ఆరోగ్యంతో ఉన్నారు. మా బంధువులు నీకు పిల్లలు పుట్టరని చాలా బాధ పెట్టారు. కాని వారి ముందు దేవుడు నా తలను ఎత్తాడు. 2006వ సంవత్సరములో అమ్మగారు **నీ పిల్లల పిల్లలను చూస్తావు** అనే వాగ్దానము మా అమ్మకి ఇచ్చారు. ఆ వాగ్దానము దేవుడు నెరవేర్చాడు. మా గృహ ప్రవేశమైనప్పుడు అమ్మగారు - తప్పక ఈ ఇంటిలో పిల్లలు నడుస్తారు అని చెప్పారు. ఆ మాటను దేవుడు రూఢీ పరిచాడు. నేను మనుష్యుల మాటలు భరించలేక ఎన్నో సార్లు ఒకరిని ఇచ్చిన చాలు అని దేవుని సన్నిధిలో ఏడ్చాను గాని దేవుడు మాకు ఇద్దరు పాపలను (కవలలు) ఇచ్చి నన్ను నా భర్తను సంతృప్తి పరిచాడు. మా పాపల పేర్లు కృతజ్ఞ, కృతిక. ప్రార్థించిన అమ్మగారికి వందనములు. దేవునికి సమస్త మహిమ కలుగును గాక!

**11. శశి, బ్యాంక్ మేనేజర్, ఎస్.బి.ఐ., జూబ్లీహిల్స్:** సిస్టర్ జాయ్ చెరియన్‌గారు, నేను 1988 నుండి ఒకే బ్యాంక్‌లో సహోద్యోగులుగా పనిచేశాము. మాకు ఆవిడ చాలా మార్గదర్శకురాలు. గడచిన 4,5 సంవత్సరాలలో నా స్వానుభవం ఏమంటే మా బావగారికి చాలా సీరియస్ అయి లంగ్ క్యాన్సర్ వచ్చింది. చాలా టెన్షన్ పడ్డాము. అసలు హోప్స్ లేవనుకున్నాము. జాయ్ చెరియన్‌గారు రోజంతా ప్రార్థన చేయించారు. ఆయన ఇప్పుడు కోలుకొని చాలా ఆరోగ్యంగా ఉన్నారు. అలాగే మా కజిన్ ఒకాయనకు ఇండో అమెరికన్ హాస్పిటల్‌లో క్యాన్సర్ అని చెప్పారు. జాయ్ చెరియన్‌గారు మీరేమీ భయపడనక్కరలేదు; ఏమీ ఉండదని చెప్పారు. దేవుని కృపనుబట్టి ఆ రిపోర్ట్స్ అన్నీ తప్పు అయినవి. అందరు చాలా ఆనందపడ్డారు. దేవునికి స్తోత్రములు. ప్రత్యేకంగా జాయ్ చెరియన్‌గారికి నా వందనములు.

**12. లిల్లీ గ్రేస్, టి.ఆర్.టి. క్వార్టర్స్, విద్యానగర్:** 14.8.2017లో యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో నా వివాహము జరిగింది. అమ్మగారు మమ్మును ఆశీర్వదించి మా గర్భఫలంకొరకు ప్రార్థించారు. దేవుడు 6 నెలలకు నా గర్భము తెరచాడు. చెకప్‌కొరకు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు నీకు థైరాయిడ్ చాలా ఎక్కువగా ఉందని చెప్పారు. నేను అమ్మగారి దగ్గరకు వచ్చి ప్రార్థన చేయించుకొన్నాను. అమ్మగారు **"ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలవంతటిమీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను; ఏదియు మీకెంతమాత్రమును హానిచేయదు."** - లూకా 10:19 అనే వాగ్దానమును రోజుకు 10సార్లు వ్రాయమన్నారు. నేను రోజుకు 10 సార్లు నెల రోజులు వ్రాశాను. మళ్లీ గత నెల చెకప్‌కు వెళ్లినప్పుడు 'థైరాయిడ్ నార్మల్‌కు వచ్చింది. థైరాయిడ్ లేదు' అని చెప్పారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**13. దెబోర:** మా మామయ్య కుమార్తె వివాహముకొరకు అందరం ఎదురుచూస్తున్నాము. ఆమెకు చాలా సంబంధాలు వచ్చాయి కాని వివాహము నిశ్చయము కాలేదు. వివాహము చాలా ఆలస్యము అయ్యింది. అయితే నేను 2018 ఫిబ్రవరి 19 నుండి జరిగిన 40 రోజుల సిలువధ్యానాల్లో కొన్ని ప్రార్థన అంశములు పట్టుకొని ప్రార్థించాను. ప్రతిరోజు యు.పి.ఎఫ్. ఆలయానికి వచ్చి ఆ అంశములపై చెయ్యిపెట్టి ప్రార్థించాను. ఆ అంశాల్లో ఒకటి మా మామయ్య కుమార్తె వివాహము. దేవుడు గొప్ప కార్యం చేశాడు. మార్గమునకు అడ్డుగా ఉన్నవన్నీ తొలగించాడు. దేవుని కృపవలన మంచి సంబంధం వచ్చి వివాహం ఘనంగా జరిగింది. కుటుంబము కలుగజేసి ఆశీర్వదించిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**14. మహేశ్వరి, రాంనగర్:** నేను యు.పి.ఎఫ్.కు వచ్చి అనేక మేళ్లు పొందాను. ఉపవాస ప్రార్థనలకు వచ్చినప్పటినుండి దేవుడు గొప్ప కార్యాలు చేస్తున్నాడు. నా పిల్లలు గతంలో సరిగ్గా చదివేవారు కాదు. యు.పి.ఎఫ్. సంఘంలోని ఓ యౌవనస్థుని వద్ద ట్యూషన్‌కు పంపుటవలన వారిలో కొంత మార్పువచ్చింది. వారికి 15,16 సంవత్సరాల వయస్సు. ఇప్పుడు 7,8వ తరగతి చదువుతున్నారు. వారి చదువుల విషయమై దేవునిమీద భారమువేసి ప్రార్థిస్తున్నాను. నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక పూర్ణహృదయముతో నామీద ఆధారపడు, నీ సంతానమును విస్తరింపజేస్తాను అనే వాగ్దానము యు.పి.ఎఫ్. సంఘంలో ఇవ్వబడినవి. 2017-2018 సంవత్సరం రిపోర్ట్స్ తీసికొని వెళ్లినప్పుడు భయపడ్డాను గాని దేవుని కృపనుబట్టి వారికి మంచి ఫలితాలు వచ్చాయి. మరియు నాకు కనుగ్రుడ్డుపై పొరవచ్చింది. డాక్టర్స్ ఆపరేషన్ చేయాలన్నారు. మందిరములో ప్రార్థించుకొన్నప్పుడు దేవుడు నేను నిన్ను భద్రంగా కాపాడెదను అనే వాగ్దానముతో ధైర్యపరచాడు. దేవుని కృపనుబట్టి కంటి ఆపరేషన్ చేయించుకున్నాను. ఆపరేషన్ విజయవంతమైనది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి సంఘానికి వందనములు.

**15 సరయు:** అమ్మగారు నేను బస్సు ప్రయాణంద్వారా స్నేహితులము. నేను యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చి ఆశీర్వదింపబడ్డాను. సంపూర్ణ రాత్రి ప్రార్థనకు వెళ్తాను. నాకు ముగ్గురు పిల్లలు. రెండవ బాబు, పాప దేవుని హత్తుకొని జీవించేవారు. నా పిల్లలు, నేను రక్షింపబడ్డాము. నా భర్త రక్షణ, పెద్దబాబు సమస్యలనుండి విడుదల, రెండవ బాబు, పాప వివాహాలకొరకు సెప్టెంబర్ 2016లో జరిగిన సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపములు వ్రాశాను. వాటిలో ఒక్కటి అయినా జరగాలని ప్రార్థించాను. 2016 అక్టోబర్ రెండవ వారములో దేవుడు మా పట్ల ఊహించని అద్భుత కార్యము చేశాడు. పాపకు, బాబుకు మంచి సంబంధాలు వచ్చాయి. 2016 డిసెంబర్‌లో ఒకే వారంలో దేవుడు రెండు వివాహాలు ఘనంగా జరిగించాడు. పెద్ద కోడలు, చిన్న కోడలు, అల్లుడు అందరూ రక్షింపబడ్డారు. దేవుని నామమునకే మహిమ కలుగును గాక. అమ్మగారికి, సంఘానికి వందనములు.

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ☞ ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ☞ ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో
- ☞ ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044.
- ☞ ప్రతి ఆదివారము **"సండే స్కూల్"** ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. మరియు సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ☞ ప్రతి సోమవారము "మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్" సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి సోమవారము **"తల్లుల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ☞ ప్రతి మంగళవారము "ప్రార్థన కూడిక" ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ☞ ప్రతి బుధవారము "క్వయర్ ప్రాక్టీస్" సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి గురువారము **"బైబిలుస్టడి"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు
- ☞ ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగులకొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ☞ ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** మ॥ 2.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు. **"యౌవనస్థుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ☞ ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.యు.పి.ఎఫ్. రాంనగర్‌లో
- ☞ ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారము మూడు రోజులు **"ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, సా॥ 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో జరుగును.
- ☞ ప్రతి నెల ఆఖరి బుధవారము **"సంపూర్ణ రాత్రి పార్థన"** రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- ☞ అవసరతల చొప్పున **గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు** జరుపబడును.

# పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| **దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **మీ హృదయము కలవరపడనియ్యకుడి (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నూతన సంవత్సర తీర్మాణములు (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** | **వెల రూ. 30/-** |
| **కాపరి లక్షణములు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుడు కోరునది (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవుని వెయ్యి నామములు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసురాలైన తల్లి (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుని యొద్దనుండి ఒక మాట (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రొత్త మనస్సు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రైస్తవ కుటుంబము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **స్త్రీలు - పరిశుద్ధత, పరిశుభ్రత (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఈ నది ఎక్కడ పారును... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పక్షిరాజు విశ్వాసి (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.)** | **వెల రూ. 50/-** |
| **హృదయపరీక్ష (MP3)** | **వెల రూ. 60/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - II**<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - III**<br>201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IV**<br>301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - V**<br>401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VI**<br>501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VII**<br>601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VIII**<br>701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IX**<br>801-900 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - II** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - III** | **వెల రూ. 100/-** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 150/-** |
| **"జీవపు మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"**జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.20/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు &హిందీ) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నూతర సంవత్సర క్యాలెండరు"** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 60/-** |

**"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." - యోహాను 14:14**

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 27 జూన్ 2018 (బుధవారం)**
**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**

**UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)**

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు: ____________________

Address
చిరునామా : ____________________

____________________

____________________ PIN : | | | | | | |

Your Church Name
మీ సంఘము పేరు : ____________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|

Date : ..................................................
Signature

పార్థించండి! **ప్రకటన** పాల్గొనండి!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 20.**

**ఫోన్ : 040-27624030/31, 29704032**

**ప్రతి ఆదివారము**

**ఉదయకాల ఆరాధన**

**ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు**

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

**సాయంకాల ఆరాధనలు**

**ఇంగ్లీష్ : సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు**

**తెలుగు: సా॥ 6 గం॥ల నుండి రాత్రి గం॥ 8-30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

## "జీవపు మాటలు"

**కల్వరి** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు**

**రక్షణ** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు**

**శుభవార్త** ఛానెల్‌లో

**ప్రతి రోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00 గం॥లకు**

**ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు**

**ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు**

**గాస్పెల్** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు**

**ఆరాధన** ఛానెల్‌లో

**ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు**

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు
ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి,
మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్ - 20.
ఫోన్ : 040-27624030 / 31, 29704032**

***VISIT US AT :***
***Email : joycherian@hotmail.com,***
**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,
# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,
Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**

Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862

This document was created with the Win2PDF “print to PDF” printer available at
http://www.win2pdf.com

This version of Win2PDF 10 is for evaluation and non-commercial use only.

This page will not be added after purchasing Win2PDF.

http://www.win2pdf.com/purchase/